




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States






సంపుటి : 23 | సంచిక : 181 | ది.20-9-2024 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-



सत्यमेव जयते

## సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి,

# మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం' అని ప్రజల చేత అనిపించుకుంటోంది కూటమి ప్రభుత్వం

అవ్వాతాతలకు పింఛన్
**రూ.4000 అయ్యింది**
దివ్యాంగులకు
**రూ.6000 ఇస్తున్నారు**



అమ్మలాగా లక్షల మందికి
**ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్**



నిరుద్యోగ యువత భవిష్యత్తుపై
**వెలుగు సంతకం మెగా డీఎస్సీ**




కష్టాల్లో ఆప్తుడిలా తోడు నిలిచాడు
**వరదపై విజయం సాధించేలా చేసాడు**



ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో
**ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా**



రైతుబిడ్డకే తెలుసు రైతు కష్టం
**రూ.1674 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిల చెల్లింపు**



# ఇది మంచి ప్రభుత్వం

జారీ చేసినవారు: డైరెక్టర్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.

**ఇక మీదట కూడా ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని చంద్రబాబుగారు హామీ ఇస్తున్నారు**

# అఖిలపక్ష నాయకులతో ఎంపీడీవో సమావేశం

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్,మండలంలోని పలు పార్టీ నాయకులతో గురువారం ఎంపీడీవో భారతి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ



తెలంగాణ 2వ సాధారణ ఎన్నికల నిర్వహణ కోసం అని గ్రామపంచాయతీలలో వార్డ్ లో విభజన, ఓటర్ జాబితా లో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపువచ్చని అన్నారు అనంతరం అఖిలపక్ష నాయకులు సుజాతనగర్ గ్రామపంచాయతీ పరిధిలో గతం లో సిరిపురం గ్రామమం నుండి 1వ వార్డ్ ప్రారంభం అయ్యేదని , 2019 నుండి వేపలగడ్డ నుండి వార్డ్ 1 ప్రారంభం చేస్తున్నందున ఓటర్ లు గందరగోళంకు గురి అవుతున్నారని, పాత పద్ధతి లోనే వార్డ్ విభజన చేయాలనీ ఎంపీడీఓను కోరారు. ఈ సమావేశంలో ఎంపీ ఓ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ చింతలపూడి రాజశేఖర్, సిపిఐ పార్టీ భూక్యా దస్రు, సిపిఎం పార్టీ వీర్ల రమేష్, బీజేపీ పార్టీ జి.రమేష్ బాబు, టిఆర్ఎస్ పార్టీ సత్యనారాయణ, ఎం. శ్రీనివాస్లు, కాంగ్రెస్ జిల్లా ఇంచార్జి, సీనియర్ అసిస్టెంట్ జీవి, రమణ తదితరులు పాల్గొన్నారు.

# మిలాద్-ఉన్-నబీ బందోబస్త్ ఏర్పాట్లు పరిశీలించిన సీపీ!!

ప్రశాంతమైన వాతావరణంలో ర్యాలీ నిర్వహించుకోవాలి

రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్



**పెద్దపల్లి : సెప్టెంబర్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మిలాద్-ఉన్-నబీ బందోబస్త్ ఏర్పాట్లను పెద్దపల్లి డిసిపి చేతనతో కలిసి పరిశీలించినారు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎమ్. శ్రీనివాస్. ఈ సందర్భంగా పట్టణమంతా కలియ తిరుగుతూ పలు సూచనలు పోలీసు అధికారులకు తెలిపారు సిపి. ర్యాలీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి బందోబస్తు, పటిష్ట భద్రత, నిఘా ఉండాలి అని ఆదేశించారు. శాంతియుత వాతావరణంలో ముస్లిం సోదరులు పండుగ జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సిపి వెంట అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి, పెద్దపల్లి ఏసిపి, సీఐలు, ఎస్ఐలు ఉన్నారు.

# వినాయక నిమజ్జనానికి కూకట్ పల్లి సీఐని ఆహ్వానించిన ఉత్సవ కమిటీ సభ్యులు...



**కూకట్ పల్లి,సెప్టెంబర్19 (వార్తాప్రభ):** శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లో గల మహంకాళి నగర్ వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపం వద్ద శుక్రవారం జరిగే నిమజ్జన కార్యక్రమానికి రావలసిందిగా కూకట్ సిఐ ముత్తును ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ మేరకు ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగరాజు కమిటీ సభ్యులు ఎర్రవల్లి ప్రభాకర్ రావు, అంబాల మహేష్ గౌడ్ తదితరులు సిఐని మర్యాదపూర్వకంగా కలిసి సాలువతో సత్కరించి ఆహ్వానించారు.

# బిజెపి శక్తిని సభ్యత్వంతో నిలుపుదాం!!

- ప్రతి పోలింగ్ బూత్‌లో 200 మంది సభ్యత్వాలు టార్గెట్
- రామగుండం బిజెపి మహిళా నేత కందుల సంధ్యారాణి

**పెద్దపల్లి/ రామగుండం: సెప్టెంబర్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)** బిజెపి శక్తిని సభ్యత్వం నమోదుతో నిలుపుదాం అని అన్నారు రామగుండం బిజెపి మహిళా నేత కందుల సంధ్యారాణి. ఈ మేరకు సభ్యత్వ ప్రచార సంబంధిత సమావేశం గోదావరిఖని బిజెపి కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుల సంధ్యారాణి హాజరై బిజెపి నాయకులకు, కార్యకర్తలకు సభ్యత్వ నమోదుపై పలు సూచనలను చేశారు. ప్రతి పోలింగ్ బూత్‌లో 200 మంది సభ్యత్వాలు టార్గెట్ చేస్తూ నమోదు ప్రక్రియ చేయాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలి అని సూచించారు. సభ్యత్వ నమోదు అంశంపై నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడూరి రమేష్, గుండబోయిన భూమయ్య, నవీన్, పంగ రవి, ఇప్ప నరసింహులు, అందె రాజ్ కుమార్, బొడ్డుపల్లి రంజిత్, మచ్చ విశ్వాస్, ప్రవీణ్, బియ్యల మహేందర్, గజ్జెల భాస్కర్, దాసరి సుమలత, రెవెల్లి పద్మ, స్వప్న, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఢిల్లీ బీజేపీ నాయకుడు సింగ్ ఖబడ్దార్!!

- కాంగ్రెస్ పెట్టిన భిక్షతో ఎమ్మెల్యే అయినవ్ బిడ్డా
- దేశం కోసం ప్రాణాలు అర్పించినది గాంధీ కుటుంబం
- కాంగ్రెస్ కార్పొరేటర్ మహంకాళి స్వామి
- గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్



**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)** ఢిల్లీ బీజేపీ నాయకుడు సింగ్ ఖబడ్దార్ అని హెచ్చరించారు రామగుండం కాంగ్రెస్ కార్పొరేటర్ మహంకాళి స్వామి, గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్. ఢిల్లీ బీజేపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే తన్వీదర్ సింగ్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై వివాదాస్పద వ్యాఖ్యల పట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో అతని దిష్టిబొమ్మ



దహనం చేసి నిరసన జ్వాలలు ఉవ్వెత్తున ఎగసేలా ఆందోళన వ్యక్తం చేశారు రామగుండం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, శ్రేణులు. ఈ సందర్భంగా కాంగ్రెస్ లీడర్లు మహంకాళి స్వామి, తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పెట్టిన భిక్షతో ఎమ్మెల్యే అయినవ్ బిడ్డా అని అది యాది పెట్టుకో అని హెచ్చరించారు. తన్వీదర్ సింగ్ అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే భౌతిక దాడులు తప్పవని హెచ్చరికలు పంపారు.

# నిమజ్జనానికి తరలి వెళ్లిన గణనాధులకు ఘన స్వాగతం



**శేరిలింగంపల్లి,సెప్టెంబరు 19 (వార్తాప్రభ):** వినాయక నవరాత్రుల సందర్భంగా వాడ వాడలా పూజలందుకున్న గణనాధుడు గంగమ్మ ఒడికి తరలివెళ్లారు.రోడ్లపై స్వాగత వేదికలు ఏర్పాటు చేసి నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాధులకు స్వాగతం పలికారు.వినాయక నిమజ్జనంలో భాగంగా బుధవారం రోజున మియాపూర్ డివిజన్ పరిధిలోని గురునాథం చెరువు లోని కోనేరు వద్ద వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భద్రత కలిగించిన..జిహెచ్ఎంసి సిబ్బందిని శాలువాలతో సత్కరించి,స్వీటు డబ్బాలను భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలపై ఆ భగవంతుని ఆశీర్వాదం ఎప్పటికీ ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ చాడ కిరణ్ కుమార్ రెడ్డి,కో కన్వీనర్ అభిషేక్,విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి పిన్నం రాఘవేంద్ర,ప్రఖండ కార్యదర్శి జెరిపేటి శ్రీను,ఉత్సవ సమితి సభ్యులు రామకృష్ణ,లక్మణ్,శైలేష్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# ముస్లిం సోదరులకు "ఈద్ మిలాన్ ఉన్ నబీ" శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 19 (వార్తాప్రభ):** మహ్మద్ ప్రవక్త జన్మదినం రోజున జరుపుకునే మిలాద్ ఉన్ నబి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ లోని పిజేఆర్ నగర్ కాలనీ లో ఉన్న దర్గా ప్రాంగణంలో షౌకత్ అలీ మున్నా,ముజీబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల



వెంకటేష్ గౌడ్,ముస్లిం సోదరులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేసి, అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ"మిలాద్-ఉన్- నబీ" శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, ప్రేమ,సోదరభావం,ధర్మ చింతన ప్రతి మానవుడిలో ఉండాలని సూచించిన మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరుకుంటూ సర్వమానవ సమానత్వం,శాంతి స్థాపనే లక్ష్యంగా సాగిన మహ్మద్ ప్రవక్త బోధనలతో స్ఫూర్తి పొందాలన్నారు...ముస్లిం సోదర, సోదరీమణులకు 'ఈద్ మిలాద్-ఉన్-నబి' శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్,కాశినాథ్ యాదవ్,మరేళ్ల శ్రీనివాస్,మూర్తుజా,కైసర్, మల్లేష్,షాహీద్ అలీ,షకీల్ మున్నా,ఖాజా మియా, ఇంతియాజ్,మౌలానా,బషీర్, అస్లాం,అహ్మద్,సుల్తాన్, ఇక్బాల్,సలీమ్,అలీ, హాలిమ్,అంజాద్,షకీల్, పోశెట్టిగౌడ్,మహేష్,విలన్ శివ, షేక్ బీబీ,పుట్టం దేవి, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయండి - కంచర్ల జమలయ్య

- ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
- ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన తప్పదు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి)సుజాతనగర్,** తెలంగాణ రాష్ట్ర ఆటో క్యాబ్ ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల జమలయ్య పిలుపునిచ్చారుగురువారం జీపు జాతాలో భాగంగా సుజాతనగర్ మండల కేంద్రంలో కరపత్రాలు పంచుతూ ఆటో యూనియన్ నాయకులు ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూనిత్యం అనేక ఇబ్బందులకు గురి అవుతున్న ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సబ్సిడీపై ఆటోలు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మహాలక్ష్మి పథకం వల్ల ఆటో డ్రైవర్లకు తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారుఎన్నికల్లో హామీలు ఇచ్చినట్లుగా ఆటో డ్రైవర్లకు 12 వేల రూపాయలు అందజేయాలని అన్నారుగత ప్రభుత్వం 450 రూపాయలు ఉన్న టాక్సీని రద్దుచేసి 3000 రూపాయలు ఉన్న ఇన్సూరెన్స్ 8000 రూపాయలకు పెంచి ఆటో డ్రైవర్లకు గుదిబండలా మారిందన్నారు119 మంది ఎమ్మెల్యేలు ఉన్న అసెంబ్లీలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆటో కార్మికుల సమస్యలపై గళం విప్పారన్నారుఆటో డ్రైవర్ల అందరూ ఐక్యంగా ఉండి మన సమస్యలపై పోరాటం చేయాల్సిందేనని సుజాతనగర్ మండలం నుండి ఆటో డ్రైవర్ల అంతా లక్ష్మీదేవి పల్లి నుండి కొత్తగూడెం క్లబ్ వరకు జరిగే ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారుఈ కార్యక్రమంలోఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల సత్యనారాయణ సహాయ కార్యదర్శి జక్కుల రాములు జిల్లా కమిటీ సభ్యులు కుమారి హనుమంతరావు ఏఐటీయూసీ మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్ ఏఐటీయూసీ మండల నాయకులు బొడ్డు కేశవరావు మేకల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## వార్తా ప్రభ

## హైదరాబాద్

# ప్రజా పాలనకు పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్!!

- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాలనలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు
- అభయహస్తంతో మహాలక్ష్మి పథకం 500 రూపాయలకే గ్యాస్ పత్రాలు పంపిణీ
- 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్



**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రజా పాలనకు పెద్దపీట వేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి అని హర్షం వ్యక్తం చేశారు రామగుండం నగరపాలక సంస్థ 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్. ఈ మేరకు గురువారం డివిజన్ పరిధిలోని లబ్ధిదారులకు అభయహస్తంతో మహాలక్ష్మి పథకం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ పత్రాలు అందించారు కార్పొరేటర్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..... ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాలనలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రజల సైతం చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో సరికొత్త అధ్యాయం లిఖించాలన్నది ప్రభుత్వ అభిమతమని పేర్కొన్న కార్పొరేటర్ సమిష్టి కృషితో ఆ లక్ష్యానికి చేరుకోగలమనే ఆకాంక్షను వెల్లడించారు. గృహ జ్యోతి, ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య భీమా, రైతు రుణమాఫీ అమలు చేసి మరో ముందడుగులో భాగంగా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించే పథకం అమలుకు ప్రభుత్వం సిద్ధంగా ఉండడం సంతోషకరమైన విషయం అని తెలిపారు.

# సూరారం మార్కెట్ అసోసియేషన్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనం







**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 19 (వార్తాప్రభ) :** సూరారం మార్కెట్ లో మార్కెట్ అసోసియేషన్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన వినాయక నిమజ్జనం సందర్భంగా చేపట్టిన శోభయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా వేలం పాటలో లడ్డు ప్రసాదంను 1,31,000 వేలకు పండరి పూజ స్టోర్ కైవసం చేసుకోగా... చిన్న లడ్డు ప్రసాదంను పులిమామిడి పవన్ 75 వేలకు కైవసం చేసుకున్నారు. వినాయక శోభ యాత్రలో సూరారం మార్కెట్ అసోసియేషన్ కమిటీ పెద్దలు, యువకులు, మహిళలు ఉత్సాహంగా నృత్యాలు చేస్తు అలరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఓం శాంతి పండిత్, ప్రేమ్ చందర్, ప్రభాకర్ గుప్త, అర్జున్ బాటి, ఆకాష్ బాటి, అక్షయ్ బాటి, మహేష్, రమేష్, మున్నా లాల్ భాటి, నాగరాజు గుప్త, శ్రావణ్, మనోజ్, రంజిత్ స్థానికులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# బజరంగ్ సేన యూత్ అసోసియేషన్ వారి గణనాధుని దర్శించుకున్న మున్నంగి కిరణ్ రెడ్డి...

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 19 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సుభాష్ నగర్ కాలనీ లో బజరంగ్ సేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బజరంగ్ సేన యూత్ అసోసియేషన్ కమిటీ ఆహ్వానం మేరకు గురువారం మున్నంగి కిరణ్ రెడ్డి విగ్నేశ్వరుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కిరణ్ రెడ్డి మాట్లాడుతూ గణనాథుని యొక్క ఆశీస్సులు తెలంగాణ ప్రజల పై ఉండాలని, అందరని నిండు నూరేళ్లు చల్లగా ఆ భగవంతుడు చూడాలని మనస్ఫూర్తిగా గణనాథుని వేడుకుంటునాన్నని తెలిపారు. బజరంగ్ సేన యూత్ సభ్యులు, కాలనీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## చంద్రబాబు జమిలికి రెడీగా లేరా ?

రాజకీయంగా దిగ్గజ నేత. దేశ రాజకీయాల్లో కీలకమైన వారు, సీనియర్ మోస్ట్ లీడర్ చంద్రబాబు ఈ రోజున జాతీయ స్థాయిలో అతి ముఖ్యమైన అంశంగా ఉంటూ పెద్ద చర్చకు లేవదీస్తున్న జమిలి ఎన్నికల విషయంలో స్పందించినది అయితే లేదు అని అంటున్నారు. చంద్రబాబు ఏపీకి సీఎం, ఏపీలో ఎన్డీయే సర్కార్ సారధి, అంతే కాదు కేంద్రంలో మోడీ నాయకత్వంలోని ఎన్డీయే సర్కార్ కి బలమైన వారధి. ఈ రోజున కేంద్రంలో ముచ్చటగా మూడోసారి మోడీ ప్రధానిగా ఉన్నారు అంటే దానికి కారణం చంద్రబాబు అని చెప్పాలి. అలా కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని తన భుజాలు కాసి నిలబెడుతున్న చంద్రబాబు ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటున్న కీలక నిర్ణయాలలో ఎంతవరకూ భాగస్వామిగా ఉన్నారు అన్నది ఒక ప్రశ్న. అదే సమయంలో మోడీ ప్రభుత్వం తీసుకున్న సంచలన నిర్ణయం దేశంలో ఒకే ఎన్నికలు అంటూ జమిలికి తెర తీసిన వైనం మీద ఆయన స్పందన ఏమిటి అన్నది కేవలం ఏపీనే కాదు దేశం మొత్తం ఆసక్తిగా ఎదురుచూస్తోందిఎందుకంటే బాబు నిర్ణయమే ఇపుడు చాలా ప్రధానం. ఆయన జమిలికి ఎస్ అంటేనే బండి ముందుకు కదులుతుంది. ఆయన నో అంటే కేంద్రం ఈ విషయంలో కొంత ఆలోచనలో పడాల్సి ఉంటుంది. పార్లమెంట్ లో దీనిని సంబంధించిన బిల్లు ప్రవేశపెడితే టీడీపీ ఎంపీల మద్దతు అత్యంత కీలకంగా మారుతుంది. వారు కనుక ఓటింగ్ లో లేకపోతే బిల్లు కూడా వీగిపోతుంది. అంటే బీజేపీకి జమిలి ఎన్నికలకు ఎంతటి ఉత్సాహం చూపించినా కూడా ఇక్కడ బాబు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సిందే. అంతటి కీ రోల్ ఎన్డీయే సర్కార్ లో ప్లే చేస్తున్న చంద్రబాబు ఒకే దేశం ఒకే ఎన్నిక అన్న బీజేపీ నినాదం మీద ఏమంటారు అన్నది ఒక చర్చగా ఉంది. అయితే బాబు ఈ విషయంలో అంత సుముఖంగా లేరని ఆయన నో అనే అంటారు అని ప్రచారం కూడా సమాంతరంగా మరో వైపు సాగుతోంది. ఒకే దేశం ఒకే ఎన్నిక అన్నది అమలు చేస్తే మాత్రం బాబు దానికి ససేమిరా ఒప్పుకోరు అని కూడా అంటున్నారు. ఎందుకంటే ఏపీలో బాబు కంఫర్టబుల్ జోన్ లో ఉన్నారు. కనీ వినీ ఎరగని మెజారిటీ కూటమికి వచ్చింది. 164 సీట్లను ప్రజలు కట్టబెట్టి అయిదేళ్ళ పాటు తిరుగులేని అధికారాన్ని కట్టబెట్టారు. అందువల్ల ఈ బ్రహ్మాండమైన ఏపీ ప్రజల మ్యాండేట్ ని కాదని మళ్లీ ఎన్నికలకు ఎవరు వెళ్తారు అన్నదే ప్రశ్న. బాబు లాంటి రాజకీయ వ్యూహకర్త అయితే అసలు దీనికి అంగీకరించే పరిస్థితి ఉండదనే అంటున్నారు. అయిదేళ్ళ క్రితం 23 సీట్లకు పరిమితం అయిన దారుణ సన్నివేశాన్ని టీడీపీ అధినేత చూశారు. బాబు రాజకీయ జీవితంలో ఎపుడూ ప్రజలు అద్భుతమైన మెజారిటీని టీడీపీ కట్టబెట్టలేదు. కానీ ఈ సుదీర్ఘ కాలంలో కన్న కలలు తీరిపోయేలా ఎలాంటి కొరత లేకుండా నూటికి తొంబై 98 శాతం సీట్లను 55 శాతం ఓట్ల షేర్ ని టీడీపీ కూటమి ఇస్తే దానిని వద్దు అని ఎవరు అనుకుంటారు. అయిదేళ్ల పాటు ఈ అధికారాన్ని అర క్షణం కూడా వదలకుండా సగటు రాజకీయ నేతలు ఎవరైనా ఎంజాయ్ చేస్తారు. మరి అక్కడ ఉన్నది చంద్రబాబు. అపర చాణక్యుడు ఆయన. ఆయనకు ఈ విషయాలు తెలియవా. అందుకే బాబు మౌనంగా ఉంటున్నారు. ఆయన 2029లో షెడ్యూల్ ప్రకారం ఎన్నికలకే వెళ్లేందుకే మొగ్గు చూపిస్తారు. అంతే తప్ప జమిలికి జై కొట్టి మధ్యంతరానికి మొగ్గు చూపించరు అని అంటున్నారు. ఇక రాజకీయంగా ఢక్కా మెక్కీలు తిన్న బాబుకు జనాల నాడి బాగా తెలుసు అని అంటున్నారు. ఒక నియోజకవర్గంలో ఎన్నికల తరువాత మళ్ళీ కొద్ది నెలల తేడాలో ఉప ఎన్నిక వస్తే ఫలితం కంప్లీట్ రివర్స్ గా వస్తుంది. అలాంటిది మధ్యంతరం అంటే ఈ ఫలితాలు రిపీట్ అవుతాయని నమ్మకం ఎవరికి ఉంటుంది అన్నది కూడా టీడీపీ అధినాయకత్వానికి తెలుసు అని అంటున్నారు. పైగా ఎమ్మెల్యేలు అంతా ఏకంగా తొంబై వేలు ఎనభై వేలు డెబ్బై వేల ఓట్ల మెజారిటీతో గెలిచి వచ్చారు. మళ్లీ అలాంటి అద్భుతమైన సక్సెస్ వస్తుందో రాదో ఎవరికి తెలుసు అని అంటారు. అందుకే వారు కూడా తిరుగుబాటు బావుట ఎగరవేస్తారు అని అంటున్నారు. రాజకీయంగా మధ్యంతరం అంటే కూటమికి అత్మ హత్యా సదృశ్యం అని కూడా కూటమి పెద్దలు భావిస్తున్నారు అని అంటున్నారు. అందువల్ల ఏ విధంగా చూసుకున్నా చంద్రబాబు జమిలికి జై కొట్టే అవకాశాలు లేవు అని ప్రచారం అయితే పెద్ద ఎత్తున సాగుతోంది. మరి బాబు కీలకంగా ఉన్న ఎన్డీయే సర్కార్ మాత్రం మోడీ నాయకత్వంలో జమిలికి పోవాలనీ అనుకుంటోంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## అందాల చందమామ



రాత్రిపూట వస్తాడు
వెన్నెల కురిపిస్తాడు
అందమైన మోము వాడు
రాత్రినేలు నెలరేడు
చుక్కల నడుమ ఉంటాడు
దోబూచలాడుతాడుజి
మేఘాల పల్లకీలో
ఎంచక్కా తిరుగుతాడు
నిండు పున్నమి వేళలో
ముద్దుగా కనిపిస్తాడు
వెన్నెల పూలు వెదజల్లి
హృదయాలు మురిపిస్తాడు
అమావాస్య రోజుల్లో
అంతర్ధానమవుతాడు
పౌర్ణమి సమీపించగా
తేజోమయుడవుతాడుజి
ఆకసాన చందమామ
అందరికి మేనమామ
కొలనులోని కలువలకు
ఇష్టమెంతో మనుషులకు

**-గద్వాల సోమన్న**
9966414580

## కొండపల్లి మున్సిపాలిటీగా ని ఆదర్శం గా తీర్చిదిద్దేందుకు సహకరించండి

### మున్సిపల్ మంత్రికి ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ వినతి



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 19(వార్తా ప్రభ ప్రతినిధి):–** ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ గురువారం అమరావతి సచివాలయంలోని ఆయన చాంబర్లో ప్రత్యేకంగా కలిశారు. కొండపల్లి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది కొరత, నిధులు మంజూరు గురించి ప్రత్యేకంగా వినతిపత్రం సమర్పించారు. సుమారు లక్ష మంది జనాభా నివసించే కొండపల్లి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపా లిటీగా తీర్చిదిద్దటానికి సహకరిం చాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి నారాయణ అతిత్వరలోనే ఆయా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## "నవంబర్ లో గుంటూరులో ఐఎంఏ రాష్ట్ర సదస్సు "




**గుంటూరు టౌన్ సెప్టెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర వార్షిక సదస్సు కు ఈ ఏడాది గుంటూరు నగరం వేదిక కానుంది. సదస్సు బ్రోచర్ ను జిఎంఏ హాల్లో గురువారం గుంటూరు వైద్యులు ఆవిష్కరించారు .నవంబర్ 22, 23, 24 తేదీలలో గుంటూరు వైద్య కళాశాలలోని జింఖానా ఆడిటోరియంలో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్టు సదస్సు ఆర్గనైజింగ్ చైర్మన్, డాక్టర్ జి. నందకిషోర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ,డాక్టర్ టి. సేవ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సదస్సుకు కో చైర్మన్ గా డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు ,వైస్ చైర్మన్ గా, డాక్టర్ బి. నరేందర్ రెడ్డి, కో సెక్రటరీగా డాక్టర్ వి. మహేష్ కన్వీనర్ గా, డాక్టర్ ఎస్. ఉమాశంకర్ ,కోశాధికారిగా డాక్టర్ బి సాయికృష్ణ కార్యనిర్వహణ సమన్వయకర్తలుగావ్యవహరిస్తారన్నారు .సదస్సు నిర్వహణకు వివిధ కమిటీల చైర్మన్ లుగా డాక్టర్ ఎస్ అమర్నాథ్ ,డాక్టర్ సిహెచ్ విశ్వేశ్వరరావు, డాక్టర్ ఎం ఫణి కుమార్ ,డాక్టర్ జి వేణుగోపాల్, డాక్టర్ టి వాసు కిషోర్ ,డాక్టర్ ఎం.జగదీష్ కుమార్ ,డాక్టర్ కె.కృష్ణ ప్రసాద్ ,డాక్టర్ రమణ యశస్వి ,డాక్టర్ వి.వి రామకుమార్ ,డాక్టర్ బి .బి అప్పారావు , మహిళా విభాగం కు డాక్టర్ పి.ఎన్.ఎస్ హరిత సదస్సు వివిధ కమిటీలకు సంధానకర్తలుగా వ్యవహరిస్తారన్నారు. సదస్సుకు అతిధులుగా ఐఎంఏ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్ వి అశోకన్, కార్యదర్శి, డాక్టర్ అనిల్ కుమార్ జే నాయక్ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం జె సి నాయుడు, కార్యదర్శి డాక్టర్ పి.ఫణిధర్ , ఐఎంఏమాజీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సమరం తదితరులు పాల్గొంటారన్నారు.రెండు తెలుగు రాష్ట్రాలలోని వైద్యులు అధిక సంఖ్యలో ఈ సదస్సుకు హాజరుకావాలని డాక్టర్ జి నందకిషోర్ ,డాక్టర్ టి సేవ కుమార్ ఆ ప్రకటనలో కోరారు. మరిన్ని వివరాలకు 7569702090 నెంబర్ లో గాని,www.imaapconguntur.com ను గాని సందర్శించవచ్చన్నారు.

## ప్రేమ పేరుతో మోహించే కామాంధుడు?



**మచిలీపట్నం సెప్టెంబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నిన్న ఒక సాధారణ మహిళ , జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగి జుట్టూ పట్టుకుని ఇద్దరు మహిళలు ఘర్షణ పడ్డారు. అది కాస్త సోషల్ మీడియాలో వైరల్ కావడం, చలమల శెట్టి అనూష ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆ పంచాయతీ కాస్త పోలీస్ స్టేషన్కు చేరింది. ఆ ఇద్దరి మహిళలు ఘర్షణకు గల కారణం ప్రేమ పేరుతో మోహించే ఒక కామాంధుడు? అని తెలుస్తోంది. ఎవరైనా సహజంగా వివాహం కాకముందు ప్రేమలో పడతారు అది కూడా ఒక్క యువతి తోనే అయితే ఇతగాడు ప్రేమ పేరుతో దాదాపుగా కొంతమంది మహిళను మోసగించాడని ఆరోపణలు ఉన్నాయి. ఇతగాడికి వయసు పెరిగిన బుద్ధి మారకపోవటంతో ఈ కామాంధుడి చేష్టలకు అగ్నిసాక్షిగా వివాహం చేసుకున్న భార్య పుట్టింటికి వెళ్లి దూరంగా ఉంటుందంటే ఇతని ప్రవర్తన ఏ విధంగా ఉందో అని కొంతమంది మహిళలు విమర్శిస్తున్నారు. గొర్రె కసాయి వాడిని నమ్ముతుంది అని నానుడి బహుశా విజయ్ చేతులలో మోసపోయిన మహిళలకే తెలుస్తోంది. చలమల శెట్టి అనూష అనే మహిళ తన వద్ద 15 లక్షలు కాజేసి పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి తీరా వివాహం చేసుకోమంటే మొహం చాటేసి ఇంకో ప్రేయసి అయిన వివాహిత, ప్రభుత్వ ఉద్యోగం చేసే అనిత తో శారీరక సంబంధం ఏర్పరచుకొని మరొక ప్రేమ వ్యవహారం నడుపుతూన్న రియల్ ఎస్టేట్ బిల్డర్ విజయ్ అనే వ్యక్తిపై చిలకలపూడి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యింది. సేకరించిన సమాచారం మేరకు ఒంటినిండా బంగారం ఆభరణాలు ధరించి మహిళలను ప్రేమ పేరుతో శారీరక వాంఛ తీర్చుకునే బిల్డర్ విజయ్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. గతంలో కొన్నేళ్ల క్రితం పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. అయితే నిత్య పెళ్లి కొడుకు మాదిరిగా ఉండే ఇతగాడి మాయ వలలో మహిళలు, యువతులు పడుతున్నారు అనుటకు ఇది ఒక ఉదాహరణ. పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్న భార్య ఉండగా చలమలశెట్టి అనూష అనే మహిళతో ప్రేమ వ్యవహారం నడుపుతూ శారీరక వాంఛను తీర్చుకుంటునడట అలానే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగం చేసే వివాహిత అనితతో కూడా శారీరక సంబంధం పెట్టుకున్నాడు అనే కారణమే ఇద్దరు మహిళలు ఘర్షణకు కారణమని ఇదే కాకుండా గతంలో దిశా పోలీస్ స్టేషన్లో ఇతగాడిపై మహిళ లైంగిక కేసు కూడా ఉన్నదని సమాచారం. ఇదంతా అందరికీ తెలిసిన సత్యం. అయితే వీరికి తెలియకుండా ఇంకా ఎంతమంది స్త్రీలతో శారీరక సంబంధాలు పెట్టుకొని ఇతని మాయలో పడ్డారో తెలియాల్సి ఉంది. పోలీస్ స్టేషన్లో విజయ్ పై నమోదైన ఫిర్యాదును అతని ఫోన్ కాల్స్ డేటా ఆధారంగా విచారణ చేపట్టాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి అలానే ఆడవారి జీవితాలతో ఆడుకునే ఇతనిని కఠినంగా శిక్షించాలని, ప్రేమ పేరుతో కొంతమంది మహిళలను లోపర్చుకొని శారీరిక వాంఛ తీర్చుకుంటున్న ఇతగాడిని కఠినంగా శిక్షించాలని కోరుకుంటున్నారు. అదేవిధంగా శారీరకంగా లోబరుచుకున్న అనిత, అనూష విజయ్ భార్యకు జరిగిన అన్యాయం, ఇంకెవరికి జరగకుండా ఉండాలంటే పోలీసులు బిల్డర్ విజయ్ ను కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా ముందస్తు చర్యలు
- ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 29(వార్తా ప్రభ ప్రతినిధి):–** వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా ముందస్తుగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టినట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. అందులో భాగంగా కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నంలో ఎమ్.వి.ఆర్ కళ్యాణమండపంలో గురిజాల లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కోడూరు మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ గురువారం ప్రారంభించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల)తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కొండపల్లి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికుల కొరత సమస్య ఉందన్నారు. దీనిపై మున్సిపల్ శాఖ మంత్రి వర్యులు నారాయణకు ఇప్పటికే వినతిపత్రం సమర్పించినట్లు వెల్లడించారు. మరోసారి మంత్రిని కలసి సమస్యను వివరిస్తానన్నారు. దాతలు ఇచ్చిన సొమ్మును వాడి ఇతర ప్రాంతాల నుంచి మున్సిపల్ కార్మికులను రప్పించి కొండపల్లిలో పారిశుద్ధ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఉచిత వైద్య శిబిరాలను రోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మైలవరం నియోజకవర్గంలో విషజ్వరాల నివారణకు విస్తృతంగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఏ కొద్దిపాటి జ్వరం వచ్చినా ముందస్తుగా రక్తపరీక్షలు చేయించుకుని తగు చికిత్సలు పొందాలని సూచించారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖాధికారులు, సిబ్బంది కూడా వరద ప్రభావిత ప్రాంతాల్లో సర్వేలు నిర్వహించి ప్రజారోగ్య పరిరక్షణకు ముందస్తు చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. అవసరమైన వారికి మందులు, పండ్లు ఉచితంగా అందజేశారు. ప్రభుత్వంతో పాటు సొంత గ్రామాల్లో ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం ట్రస్టులు, స్వచ్ఛందసంస్థలు, దాతలు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ మహాకూటమి నేతలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి రూ 7 లక్షలు విరాళం చెక్ సి ఎమ్ కి అందజేత



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే శ్రీమతి ఉండవల్లి శ్రీదేవి గురువారం ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ని కలిసి వరద బాధితులకు సహాయార్థం 7లక్షల రూపాయలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఉండవల్లి శ్రీదేవి మాట్లాడుతూ మానవతా హృదయంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరద బాధితులకు ప్రత్యక్షంగా సహాయ కార్యక్రమాల్లో పాల్గొని నైతిక ధైర్యంతో పాటు వారి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తారని త్వరగా సామాన్య జనజీవనం ప్రారంభించేలాగా కృషి చేశారని అభినందించారు. వరద బాధితుల సహాయనిమిత్తం 7లక్ష రూపాయలు చెక్ అందజేసిన మొదటి దళిత మహిళ కావడం విశేషమని ఆమె సన్నిహితులు హర్షం వ్యక్తం చేశారు.

## విజయవాడలో వరద ప్రభావిత మసీదులకు మైకు సెట్లు, కార్పెట్లు అందజేత



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అంజుమన్ అహలే ఇస్లాం ప్రొద్దుటూరు కడప జిల్లా, కర్నూలు ముస్లిం సోదరులు మరియు జాహిద్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి సహకారంతో గురువారం విజయవాడ వెస్ట్ బుకింగ్ వద్ద గల ముషాపిర్ ఖానా లో విజయవాడ వరద ప్రాంతంలో నష్టపోయిన మసీదులకు మైక్ సెట్లు, ముసల్లాలు (కార్పెట్)లను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ శాఖ మరియు న్యాయ శాఖ మంత్రివర్యులు ఎన్.ఎమ్.డి. ఫరూక్ , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్, ఎమ్.హెచ్.పి.ఎస్. అధ్యక్షులు ఫరూక్ షిబ్లీ , మౌలానా హుస్సేన్ అహ్మద్ మరియు మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అన్నా క్యాంటీన్ ల ద్వారా ఆకలి తీర్చడమే చంద్రబాబు ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి




**కనిగిరి సెప్టెంబర్ 19 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలోని తీగల గొందిలో అన్న క్యాంటీన్ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గురువారం పునః ప్రారంభించారు. పేదవానికి పట్టెడు అన్నం పెట్టినప్పుడే భారతదేశానికి నిజమైన స్వాతంత్రం అని 2014లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్లు గత ప్రభుత్వంలో నిర్వీర్యం అయినాయి. కనిగిరి పట్టణంలో శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి జననీ చారిటబుల్ ట్రస్ట్, దాతల సహకారంతో అమరావతి గ్రౌండ్స్ లో నిర్విరామంగా పేదవాళ్లకు ఐదు రూపాయలకే భోజన వసతి 500 రోజులు కల్పించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా కనిగిరిలో అన్నా క్యాంటీన్ ను డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి అక్రమణ పై రెవిన్యూ అదికారులు సర్వే.

### గ్రీవెన్స్ ఫిర్యాదు పై స్పందించిన తహసీల్దార్.






**కలువాయి, సెప్టెంబర్ 19 (వార్త ప్రభ):** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కలువాయి మండలం మాదన్నగారిపల్లి గ్రామం లో ప్రభుత్వ భూమి అక్రమణ పై జిల్లా కలెక్టర్ ఆనంద్ స్పందించారు. గ్రామానికి చెందిన కొందరు భూ స్వాములు దాదాపు 150 ఎకరాల ప్రభుత్వ భూమి నీ ఆక్రమించుకొని కొద్ది కొద్దిగా అమ్ముకుంటున్నారని గ్రామానికి చెందిన అరె శంకరయ్య, నిపట్లపల్లి నరసింహులు గ్రీవెన్స్ ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాల మేరకు కలువాయి తహసీల్దార్ లీలా సంజనా కుమారి భూములను సర్వే చేసేందుకు శ్రీకారం చుట్టారు. మాదన్న గారి పల్లి గ్రామంలో ఆక్రమించుకొని ఉన్న ప్రభుత్వ భూములను విఆర్వో జనార్దన్ గ్రామ సర్వేయర్ నవీన్ లు సర్వే ప్రారంభించారు. గ్రామ సర్వే నెంబర్ల 5, 56, 207, 26, 193, 208,209,210,211, 170,177,178,223,261, 336 లలో ఉన్న ప్రభుత్వ భూమి నీ అదికారులు సర్వ్ చేశారు. ఈ సర్వే తుది నివేదికలను విఆర్వో, సర్వేయర్ లు తహసీల్దార్ కు అందజేయనున్నారు.

## కలువాయి లో హార్టికల్చర్ ప్లాంటేషన్ పై అవగాహన కార్యక్రమం

- హార్టికల్చర్ ప్లాంటేషన్ పై రైతులకు అవగాహన కల్పించిన ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు



**కలువాయి, సెప్టెంబర్ 19 (వార్తప్రభ):** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా కలువాయి మండలం లో హార్టికల్చర్ ప్లాంటేషన్ కు సంబందించిన అవగాహన కార్యక్రమం నందు గౌరవ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు రైతులకు , ఎన్. ఆర్.ఈ.జి.యస్ స్టాఫ్ మరియు హార్టికల్చల్ సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగింది. ప్లాంటేషన్ ఏపిడి కూడా రైతులకు మరియు ఎన్.ఆర్.ఈ. జి. యస్ సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగింది. ఇందుకు గాను మండలంలో ఇప్పటికే 330 ఎకరాలకు నివేదిక సిద్ధం చేశాము అని వాటికి సంబంధించి 3 సంవత్సరాలు వరకు వాటికి అవసరం అయినా అన్ని రకాల ఎరువు మందులు ఉచితంగా అందిచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి శ్రీనివాసులు, ప్లాంటేషన్ ఏపీడీ మృదుల, ఏఓ మురళీ రైతులు పాల్గొన్నారు



# రోడ్లపై వదిలితే వేలం వేస్తాం

## ఎంపీడీవో ఎస్ వెంకటరమణ



**విస్సన్నపేట సెప్టెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల కేంద్రంలో ఆవులు వలన పలు ప్రమాదాలు జరుగుతున్నాయని యజమానులు వదిలివేయడం వలన ప్రజల ఇబ్బందులకు గురవుతున్నారని విచ్చలవిడిగా వదిలివేయకుండా ఆవులను తమ సొంత స్థలంలలో ఆధీనంలో ఉంచుకోవాలని ఎంపీడీవో ఎస్ వెంకటరమణ తెలియజేశారు. టిడిపి సీనియర్ నాయకులు దమ్మాలపాటి సాంబశివరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తగు చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు. మరిన్ని వివరాలలోకి వెళితే పక్క మండలాల నుండి మాత్రమే కాకుండా పక్క రాష్ట్రాల నుండి కూడా ఆవుల యజమానులు తీసుకువచ్చి వదిలి వెళుతున్నారని పలువురు అనుకుంటున్నారు.

# ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేసే ఉద్యోగులు వినతి..!



**విజయవాడ, సెప్టెంబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి)**నూతన మద్యం పాలసీ అమలుకు రాష్ట్ర కేబినెట్ బుధవారం ఆమోద ముద్ర వేసింది. గత ప్రభుత్వ మద్యం పాలసీలో అవినీతి అక్రమాలు చోటుచేసుకున్నాయని, దాన్ని రద్దు చేస్తూ కొత్త పాలసీని తీసుకొస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది.దీంతో గత ఐదేళ్లుగా మద్యం దుకాణాల్లో పనిచేస్తున్నా ఉద్యోగులు అయోమయంలో పడ్డారు.ఈ నేపథ్యంలో ఏపీ స్టేట్ బెవరేజేస్ కార్పొరేషన్ కాంట్రాక్టు , ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం మధ్యాహ్నం ప్రభుత్వం తో చర్చలు నిర్వహించారు మూడు రోజుల్లో ప్రభుత్వం నుండి సానుకూలమైన ప్రకటన వస్తుంది అని హామీ ఇచ్చారు అని అన్నారు.అనంతరం విజయవాడ ప్రెస్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులు పి.రామచంద్రరావు మీడియా తో మాట్లాడుతూ తాము జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ద్వారా తమ ఎంపికలు పూర్తి చేశారని కానీ అప్పటి ప్రభుత్వం తమకి ఏజెన్సీ ల ద్వారా అరకొర జీతాలతో శ్రమ దోపిడి చేసింది అని ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం అయినా తమకి న్యాయం చేస్తాది అని గంపెడు ఆశలతో ఉన్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యులు చరణ్ మాట్లాడుతూ లక్షమంది ఉన్న వాలంటీర్లకు న్యాయం చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది కానీ కేవలం దానిలో 10 శాతం ఉన్న మద్యం దుకాణాల్లో ఉద్యోగులకు కూడా మేలు చేసి చరిత్రలో మిగిలిపోవాలని కోరారు.అదే విధంగా కాకినాడ జిల్లా అధ్యక్షులు చిట్టిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం తో చర్చలు జరిగాయి అని ప్రభుత్వం నుండి సానుకూలమైన స్పందన వచ్చింది అని మూడు రోజుల్లో మాకు స్పష్టమైన వివరణ ఇస్తామని హామీ ఇచ్చారు అన్నారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మద్యం దుకాణాల్లో పనిచేసే ఉద్యోగులు అందరూ ఉద్యమ బాట పడతాం అని అన్నారు.ప్రభుత్వం 12 వేల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటి సభ్యులు సంతోష్ ,సూర్య,సురేంద్ర,వైజాగ్ జిల్లా నాయకులు మోహన్, ఉమ్మడి కృష్ణ జిల్లా రమేష్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 23 న ఒస్మానియా ఎంప్లాయిమెంట్ బ్యూరోలో జాబ్ మేళా

**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి)**: రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ , యువకులకు ప్రయివేటు రంగంలో ఉద్యోగాలను కల్పించేందుకు ఈనెల 23 వతేదీన ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎంప్లాజాయిమెంట్ బ్యూరో లో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇంఫార్మేషన్, గైడెన్స్ బ్యూరో డిప్యూటీ చీఫ్ అధికారి టి. రాము తెలిపారు. ఐ.టి.ఐ డీజిల్ మెకానిక్ , డిప్లొమా మెకానికల్ , డిగ్రీ , పీజీ , బీటెక్ పోర్తీచేసిన వారు ఈ జాబ్ మేళాకు హాజరు కావాలని పేర్కొన్నారు.హైదరాబాద్ మిత్ర ఏజెన్సీస్ సహకారంతో నిర్వహించే ఈ జాబ్ మేళా సెప్టెంబర్ 23 న ఉదయం పదకొండు గంటల వరకల్లా హాజరు కావాలని, మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన నెంబర్: 7799884909

# జంగారెడ్డిగూడెంలో దొంగ నోట్ల ముఠా గుట్టు రట్టు.. ఐదుగురి అరెస్ట్

**జంగారెడ్డిగూడెం:సెప్టెంబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి)** దొంగ నోట్లు మారుస్తూ అమాయకులను మోసం చేస్తున్న ఐదుగురు ముఠా సభ్యులను ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు జంగారెడ్డిగూడెం సర్కిల్ కార్యాలయంలో డీఎస్పీ రవిచంద్ర మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అమాయకులను లక్ష్యంగా చేసుకుని అధిక నగదు ఆశ చూపి దొంగ నోట్లను విక్రయించే ఐదుగురు సభ్యులతో కూడిన ముఠాను పట్టుకుని అరెస్టు చేశామన్నారు. వీరందరికీ గతంలో నేర చరిత్ర ఉ ఒదని తెలిపారు. నిందితుల నుంచి రూ.50 వేల అసలు నోట్లు, రూ.2,40,000 నకిలీ కరెన్సీ, ఓ కారు, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఇటువంటి ముఠాలపట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ సూచించారు.



# అనూహ్యంగా వచ్చిన వరద వల్ల కృష్ణా మిల్క్ యూనియన్ కోట్లాది రూపాయల నష్టం వాటిల్లినా.......పాడి రైతుల సంక్షేమం, బోనస్ విషయంలో ఆందోళన చెందొద్దు

**■ 1996 లో పాడి పరిశ్రమ సంక్షోభం సమయంలో తెదేపా ప్రభుత్వం ఆదుకోంది. ■ నేడు ఎన్డీయే కూటమి ప్రభుత్వం మనకు అండగా ఉంటుంది ■ కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు భరోసా**





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆకస్మికముగా వచ్చిన విపత్తుల వల్ల పాడి రైతలకు ఇస్తున్న మెరుగైన పాలసేకరణ ధరకు కాని, వివిధ సంక్షేమ కార్యక్రమములలో కాని, ఇవ్వవలసిన బోనస్ లో కాని ఎటువంటి భంగం వాటిల్లదని సర్వసభ్య సమావేసము ద్వారా సమితి పాడి రైతుల అందరికి చైర్మన్ చలసాని ఆంజనేయులు భరోసానిచ్చారు. కృష్ణా మిల్క్ యూనియన్ ఫ్యాక్టరీ, విజయవాడ ఆవరణ లో 33వ సర్వ సభ్య సమావేశం చైర్మన్ చలసాని ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సర్వ సభ్య సమావేశం సందర్భముగా చైర్మన్ చలసాని ఆంజనేయులు సభను ఉద్దేశించి మాట్లాడుతూ గడిచిన ఆర్ధిక సంవత్సరం 2023 -2024 లో టర్నోవర్ రూ 1200 కోట్లు అని గత సంవత్సరం తో పోలిస్తే 9 శాతం వృద్ధి సాదించామని, అదే విధంగా పాల సేకరణ లో 4% వృద్ధి సాదించటం జరిగిందని తెలిపారు. సర్వ సభ్య సమావేశము సందర్భముగా ముంపునకు గురైన సమితి స్థిర చరాస్తులు విలువను సర్వ సభ్య సమావేశము సమీక్షించింది, ముంపునకు గురైన ఫాక్టరీ ని త్వరితగతిన పునరుద్ధరించాలని సంఘ అధ్యక్షులు ఆకాంక్షించారు. ఈ సందర్భముగా సంఘ అధ్యక్షులు తమ మాతృ సంస్థ అయిన సమితి ఫ్యాక్టరీ పునరుద్దరణ కై స్వచ్చందముగా వారి సంఘము నిధుల నుండి విరాళములు అందించుటకు ముందుకురాగా, చైర్మన్ చలసాని ఆంజనేయులు సున్నితముగా విరాళములను తిరస్కరిస్తూ. సంఘముల బలోపేతమే సమితి ముఖ్య ఉద్దేశ్యము అని, కావున ఆ నిధులను సంఘ అభివృద్ధికి వినియోగించాలని కోరారు. ఆకస్మికముగా వచ్చిన విపత్తుల వల్ల పాడి రైతలకు ఇస్తున్న మెరుగైన పాలసేకరణ ధరకు కాని, వివిధ సంక్షేమ కార్యక్రమములలో కాని, ఇవ్వవలసిన బోనస్ లో కాని ఎటువంటి భంగం వాటిల్లదని ఈ సందర్భముగా చైర్మన్ భరోసానిచ్చారు.ఈ సందర్భముగా చైర్మన్ మాట్లాడుతూ గతములో అనగా 1996లో సమితి సంక్షోబంలో ఉన్నప్పుడు సమితి సిబ్బంది స్వచ్చంద పదవీ విరమనకై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ 4.16 కోట్ల గ్రాంటును ఇచ్చి మరియు ఎన్ డి డి బి వారు ఇచ్చిన రూ 4.16 కోట్ల ఋణముకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము తరుపున హామీ ఇచ్చి సమితిని ఆదుకున్నారని గుర్తు చేశారు. అదే విధముగా ఈ వరద ముంపు విపత్తులో మరియు సమితి భవిష్యత్తు తగిన సహాయ సహకారాలు అందిస్తామని గౌరవ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని సర్వ సభ్య సమావేశములో చలసాని ఆంజనేయులు ప్రకటించారు.

# ఆపరేషన్ బుడమేరు కు యాక్షన్ ప్లాన్

**■ ఇరిగేషన్,టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, సర్వే అధికారులతో సమీక్ష ■ విజయవాడ లోనే 70 ఎకరాలు ఆక్రమణకు గురయ్యాయి ■ సీఎం కు నివేదిక అందించిన తరువాత ఆపరేషన్ బుడమేరు ప్రారంభిస్తాం ■ విజయవాడ క్యాంపు కార్యాలయంలో బుడమేరు విస్తరణపై సమీక్ష నిర్వహించిన మంత్రి నిమ్మల రామానాయుడు**



**విజయవాడ : సెప్టెంబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఆపరేషన్ బుడమేరు చేపట్టేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయడానికి ముందుగా ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ , రెవెన్యూ, సర్వే అధికారులతో విజయవాడ క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి వరదలతో ముంచెత్తుతూ బెజవాడ దుఃఖ దాయని అనిపేరున్న బుడమేరుకు భవిష్యత్ లో ఆపేరు లేకుండా , విజయవాడ ను ముంపు రహిత నగరంగా మార్చేలా చేయాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి లక్ష్యం మేరకు అన్ని శాఖల అధికారులతో గత మూడు రోజులనుండి సమీక్ష నిర్వహిస్తున్నామని అన్నారు మంత్రి రామానాయుడు. వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ నుండి పాత ఛానల్ , విజయవాడ నగరం,గుడివాడ నుండి, కొల్లేరు మీదుగా వెళ్తుంది.వెలగలేరు,కవులూరు,ఈలప్రోలు,పైడురుపాడు,గొల్లపూడి మీద నుండి, విద్యాధరపురం, విజయవాడ లోని 14,15,16 వార్డులకు సంబంధించి గుణదల, రామవరప్పాడు,ప్రసాదం పాడు,ఎనికేపాడు,వరకు మొత్తంగా 13.25 కిలోమీటర్లు వరకు బుడమేరు ఆక్రమణలకు గురికాగా ఇందులో ఎక్కువ వ్యవసాయ ఆక్రమణలుగా గుర్తించారు. వీటిలో ప్రత్యేకంగా విద్యాధరపురం నుండి గుణదల వరకు విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోనే 202 ఎకరాలకు గానూ 70 ఎకరాలు ఆక్రమణకు గురికాగా వీటిలో 3051 ఇళ్ళ నిర్మాణాలు జరిగినట్లు గుర్తించామని అన్నారు.ఇలా బుడమేరు విస్తరణ ఎంత,ఇందులో ఆక్రమణలు ఎంత అయ్యాయి అని గుర్తించడమైనది. ఇవన్నీ కూడా ముఖ్యమంత్రి దృష్టిలో పెట్టడం,అదేవిధంగా చీమలవాగు, కేసరపల్లి, ఎనికేపాడు,యూటిల సామర్ధ్యం పెంచాల్సిన అవసరం ఉంది.ఎనికేపాడు నుండి కొల్లేరు వరకు వెళ్ళే 50.6 కిలో మీటర్ల కాలువ గట్లను మరింత బలోపేతం చేయడం,ఈ గట్టును ఎంత మేర,ఎక్కడెక్కడ బలోపేతం చేయాలి,లైనింగ్,విస్తరణ పనులు ఎంత మేర చేయాలో సమీక్షించాం. బుడమేరు పాత ఛానెల్ అంతా నగరంలోని ఇళ్ళ మధ్య నుండి ప్రవహిస్తుంది కావున, దీనికి సమాంతరంగా వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ నుండి పాముల కాలువ,ముస్తాబాద్ కెనాల్ మీదుగా ఎనికేపాడు కెనాల్ ను విస్తరణ చేయడం ద్వారా బుడమేరుకు వచ్చే వరద నీటిని మళ్ళించే అవకాశం ఉంటుంది.అందుచేత పాముల కాలువ,ముస్తాబాద్ కాలువ లు ఇరిగేషన్ పరంగా ఎంత వరకు విస్తరణ చేయవచ్చు,ఈ ప్రాంతంలో అంతా కూడా వ్యవసాయ భూములే కాబట్టి అక్కడ దీనికి ఉన్న అవకాశాలను గుర్తించాలని అధికారులకు సూచించాం.ఇలా అన్ని అంశాలూ ఒక కొలిక్కి వచ్చిన తరువాత ఒక ప్రజెంటేషన్ తయారు చేసుకుని యాక్షన్ ప్లాన్ ను ముఖ్యమంత్రి దృష్టిలో పెట్టి ఆయన నిర్ణయాన్ని బట్టి బుడమేరు ఆపరేషన్ ను ప్రారంభిస్తాం అని అన్నారు మంత్రి నిమ్మల రామానాయుడు.

# భారత విద్యార్థులకు బ్యాడ్ న్యూస్ చెప్పిన కెనడా



ఇటీవల కాలంలో కెనడా తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచంలోని పలు దేశాలకు నిరాశను కలిగిస్తున్నాయి. విద్యా.. ఉపాధి అవకాశాల కోసం కెనడా వైపు చూసే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్న ఆ దేశం.. తాజాగా మరో నిర్ణయాన్ని తీసుకుంది. తమ దేశంలో తాత్కాలిక నివాసితుల సంఖ్యను తగ్గించేందుకు సిద్ధమైంది. విదేశీ విద్యార్థులకు స్టడీ పర్మిట్లు.. వర్కర్లకు పని అనుమతులపై మరిన్ని ఆంక్షలు తీసుకురానున్నట్లుగా పేర్కొంది. తాజాగా ప్రకటించిన నిర్ణయం కెనడాకు వెళ్లాలనుకునే విదేశీయులకు నిరాశకు గురి చేయనుంది. ఇంతకూ ఈ తరహా నిర్ణయాలు ఆ దేశం ఎందుకు తీసుకుంటున్నట్లు? అన్న ప్రశ్నకు సమాధానం వెతికితే.. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగంతో పాటు.. కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడో మీద ప్రజల్లో పెరిగిన వ్యతిరేకతతో.. దాన్ని తగ్గించుకోవటానికి విదేశీయుల విషయంలో పరిమితులు పెట్టాలన్నట్లుగా ఆయన ప్రభుత్వ తీరుంది. వచ్చే ఏడాదిలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో చేపట్టిన సర్వేల్లో ట్రూడో నేత్రత్వంలోని లిబరల్ ప్రభుత్వం వెనుకంజలో ఉంది. వలసల కారణంగా నిరుద్యోగం పెరిగిందంటూ స్థానికుల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు ఎదురవుతున్నాయి. విదేశీ విద్యార్థులతో తమ దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనమే అయినప్పటికీ కొందరు చెడు శక్తులు తమ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కారణంగా తాము నియంత్రించక తప్పట్లేదన్నారు. దేశంలో అంతకంతకూ పెరుగుతున్న ఇళ్ల కొరత.. నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టటం కోసమే ట్రుడో సర్కారు ఈ తరహా నిర్ణయాన్ని తీసుకుంటున్నట్లుగా సమాచారం. ఇమ్మిగ్రేషన్ గణాంకాల ప్రకారం 2023లో 5.09 లక్షల మంది విదేశీ విద్యార్థులకు స్టడీ పర్మిట్లు జారీ చేశారు. ఈ ఏడాది మొదటి 7 నెలల్లో 1.75 లక్షల మందికి పర్మిట్లు జారీ చేశారు. విదేశీ వర్కర్లు.. విద్యార్థుల భాగస్వాములకు పని అనుమతులు ఇచ్చే విషయంపై పరిమితులు విధించనున్నట్లుగా ట్రూడో సర్కారు వెల్లడించింది. కెనడాలో ఇళ్ల కొరత అంతకంతకూ ఎక్కువ అవుతోంది. దీంతో దిద్దుబాటు చర్యలను చేపట్టిన ట్రూడో సర్కారు..వలసలను తగ్గించే పనిలో పడింది. వలసలకు సంబంధించిన అంచనాల ప్రకారం చూస్తే.. గడిచిన రెండేళ్లలో కెనడాలో తాత్కాలిక నివాసితుల సంఖ్య రెట్టింపు అయినట్లుగా చెబుతున్నారు. 2022లో వీరి సంఖ్య 14 లక్షలు ఉంటే.. 2024 నాటికి అది కాస్తా 28 లక్షలకు చేరుకుంది. దీంతో.. దేశ జనాభాలో తాత్కాలిక నివాసితుల సంఖ్యను 5 శాతానికి పరిమితం చేయనున్నట్లు కెనడా వెల్లడించింది. తాజా నిర్ణయం భారత విద్యార్థులకు ఆశనిపాతంగా మారనుంది. ఎందుకుంటే.. కెనడాలో చదువుకోవటానికి వెళ్లే విదేశీ విద్యార్థుల్లో అత్యధికులు భారతీయులే. 2022లో ఆ దేశం జారీ చేసిన విదేశీ పర్మిట్లలో 41 శాతం భారతీయులే కావటం గమనార్హం. భారత ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం చూసినా.. కెనడాలో భారత విద్యార్థుల సంఖ్య ఎంత ఎక్కువగా ఉంటుందన్న విషయం ఇట్టే అర్థమవుతుంది. ప్రస్తుతం విదేశాల్లో చదివే విద్యార్థుల సంఖ్య 13.35 లక్షలు కాగా.. ఒక్క కెనడాలోనే మన విద్యార్థులు 4.27 లక్షల మంది ఉన్నారు. 2013 నుంచి 2022 మధ్య పదేళ్ల కాలంలో కెనడాకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య పెరుగుదల 260 శాతంగా ఉండటం గమనార్హం.

# దసరా నవరాత్రులకు ముస్తాబవుతోన్న ఇంద్రకీలాద్రి.. పెండింగ్ పనులను చకచకా పూర్తి చేస్తున్న సిబ్బంది

దసరా నవరాత్రులు లేదా శరన్నవరాత్రులను భారతదేశం అంతటా గొప్ప ఉత్సాహంతో జరుపుకుంటారు. నవరాత్రులు పదవ రోజున చెడుపై మంచి సాధించిన



విజయానికి గుర్తుగా దసరా ఉత్సవాలను జరుపుకుంటారు. ఈ ఏడాది దసరా నవరాత్రి ఉత్సవాలు 2024 అక్టోబర్ 03వ తేదీ గురువారం ఘట స్థాపనతో మొదలై.. అక్టోబర్ 12, శనివారం విజయ దశమి వేడుకతో ముగుస్తాయి. ఈ సమయంలో తొమ్మిది రోజులు దుర్గాదేవి అవతారాలను శక్తి, జ్ఞానానికి సంబంధించిన దేవతగా పూజిస్తారు. ఈ నేపథ్యంలో దసరా నవరాత్రులకు ఇంద్రకీలాద్రి ముస్తాబవుతోంది. వచ్చే నెల 3 నుంచి 12 వరకు జరుగనున్న దసరా ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు ఆలయాధికారులు. నవరాత్రులకు ఇంకా 20 రోజుల సమయం మాత్రమే ఉండటంతో పనులు శరవేగంగా చేస్తున్నారు. సామాన్య భక్తులకు పెద్ద పీట వేస్తున్న అధికారులు : ఇంద్రకీలాద్రిపై ప్రతి ఏడాది దసరా నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతాయి. దసరా వచ్చిందంటే చాలు నవరాత్రుల్లో సుమారు 14 లక్షల మంది భక్తులు దుర్గమ్మను సందర్శించుకుంటారు. తొమ్మిది రోజుల పాటు రోజుకో అలంకారంతో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. 9 రోజుల పాటు జరిగే నవరాత్రుల కోసం ఇంద్రకీలాద్రిపై ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తున్నారు ఆలయ అధికారులు. గతేడాది దసరా ఉత్సవాలకు 13 లక్షల మంది భక్తులు వచ్చారు. ఈ ఏడాది ఆ సంఖ్య కన్నా మరో లక్ష అదనంగా భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నారు. సామాన్య భక్తులకు అధికారులు పెద్ద పీట వేస్తున్నారు. సర్వ దర్శనం నుంచి ప్రత్యేక దర్శనం వరకు అన్ని దర్శనాలకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. అది కూడా విపరీతమైన ఎండ కాసినా.. వర్షం వచ్చినా క్యూలైన్లలో ఉండే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఎప్పటిలాగే వినాయకుడి గుడి నుంచి ప్రారంభమయ్యే క్యూ లైన్స్ ఘాట్ రోడ్డు మీదుగా ఇంద్రకీలాద్రికి వెళ్తాయి. ప్రతి ఏడాది ఇంద్రకీలాద్రిపై ప్రోటోకాల్, వీఐపీ దర్శనాలతో సాధారణ భక్తులకు తీవ్ర అంతరాయం కలిగేది. క్యూ లైన్ల వద్ద ప్రతి ఏటా గొడవ సర్వసాధారణమైంది. అయితే ఈ సారి అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఆలయాధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రోటోకాల్ దర్శనాలకు కొంత సమయాన్ని కేటాయించారు. ఆ సమయంలో మాత్రమే అమ్మవారిని దర్శించుకునేలా వీఐపీలు రావాల్సి ఉంటుందని తెలియచేస్తున్నారు. దసరాకు కేవలం 20 రోజుల సమయం : ఇంద్రకీలాద్రిపై ఇప్పుడు కొండ చరియలు ఓ పెద్ద సవాల్‌గా మారాయి. వరదలు, భారీ వర్షాల వల్ల ఇప్పటికే కొండ నలుమూలల కొండ చరియలు విరిగిపడ్డాయి. ఆ పనులు ఇంకా పూర్తి కూడా కాలేదు. దసరాకు కేవలం 20 రోజుల సమయం మాత్రమే ఉంది. దీంతో పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రమాదకరంగా ఉన్న చోట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం కూడా ఉన్నది. మొన్నటి వర్షానికి గుడి కింద హైదరాబాద్ ప్రధాన రహదారిపై భారీఎత్తున కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో పాటు ఘాట్ రోడ్‌లోనూ కొండపై చాలా చోట్ల బండరాళ్లు పడ్డాయి. దీనిపైన దృష్టి పెట్టిన అధికారులు ప్రత్యేకమైన నిపుణుల బృందం సహాయం తీసుకుంటున్నారు. ఆ బృందం ఇచ్చే నివేదిక ఆధారంగా శాశ్వత, తాత్కాలిక పరిష్కారం దిశగా అడుగులు వేయబోతున్నారు. ఇప్పటికైతే పెండింగ్‌లో ఉన్న పనులను చకచకా పూర్తి చేస్తున్నారు. అసలే వానలు, వరదలతో విజయవాడ వాసులు నానా అగచాట్లు పడ్డారు.. తమ కష్టాలను దుర్గమ్మకు మొరపెట్టుకుందామనుకుంటున్న స్థానికులకు, అలాగే నవరాత్రుల్లో అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఈ సారి ఎలాంటి అవాంతరాలు, అవరోధాలు కలుగకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు.

# ప్రపంచంలోనే నెయ్యితో నిర్మించిన ఏకైక దేవాలయం.. ఎప్పుడైనా చూసారా? ఈ సారి తప్పక వెళ్లండి..

ప్రపంచంలోకెల్లా అరుదైన, అద్భుతమైన దేవాలయం ఒకటి ఉంది. ఈ ఆలయ నిర్మాణ ప్రక్రియ మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తుంది. ఎక్కడైనా ఎలాంటి నిర్మాణానికైనా సిమెంట్, ఇసుక, నీటిని ఉపయోగిస్తారు. కానీ, ఈ ఆలయం నిర్మాణానికి మాత్రం నెయ్యి వినియోగించారు. అది కూడా కేజీ రెండు కేజీలు నామ మాత్రంగా కాదండోయ్ ఏకంగా 40 వేల కేజీల నెయ్యిని ఉపయోగించారట. ఇలాంటి అరుదైన ఆలయం ఎక్కడ ఉంది.. ఆ ఆలయ విశిష్టతలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. రాజస్థాన్ లోని భండాసర్‌లో ఉంది ఇలాంటి అరుదైన దేవాలయ. 15వ శతాబ్ధంలో బండా షా ఓస్వాల్ అనే సంపన్న వ్యాపారి ఈ ఆలయాన్ని నిర్మించారు. జైనమతంలోని ఐదవ తీర్థంకరుడైన సుమతీనాథ్ కు ఈ ఆలయం అంకితం చేశారు. అనేక జైన దేవాలయాల మాదిరిగానే ఈ ఆలయం కూడా చక్కని శిల్పాలు, రంగు రంగుల కుడ్య చిత్రాలతో అందంగా ఆకర్షణీయంగా నిర్మించారు. మూడు అంతస్తులలో ఈ నిర్మాణం ఉఒటుంది. ప్రతి ఒక్కటి జైన సంస్కృతిని కళ్లకు కట్టినట్టుగా చూపుతుంది. గోడలు, స్తంభాలు, పైకప్పులు అన్నీ అందమైన పెయింటింగ్స్, కళాకృతులతో కనువిందు చేస్తుంటాయి. వివిధ జైన తీర్థంకరుల జీవితాల దృశ్యాలను చూపుతాయి. ఈ ఆలయ నిర్మాణం వెనుక వైవిధ్యభరితమైన కథలు ప్రచారంలో ఉన్నాయి.

# మాధవరెడ్డి కి ఘనంగా నివాళు లర్పించిన కాంగ్రెస్ నేతలు



**కూకట్ పల్లి,సెప్టెంబర్19 (వార్తాప్రభ):**ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు తొలిదశ తెలంగాణ ఉద్యమకారుడు దివంగత నేత సింగిరెడ్డి మాధవ రెడ్డి15వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆహ్వానం మేరకు కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తో పాటు గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్, కెపిహెచ్బి డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంటా శ్రీనివాస్ గౌడ్, సుబ్బు నాయుడు,రాజేష్ యాదవ్, రవి,చిట్టిబాబు చలపతిరావు, వీరాంజనేయ,షణ్ముఖం, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలీలపై ఫుల్ ఫోకస్.. అందుకేనా?




యంగ్ బ్యూటీ శ్రీలీల.. ఇండస్ట్రీలోకి వచ్చిన తక్కువ టైమ్ లోనే ఎక్కువ పాపులారిటీ, క్రేజ్ సంపాదించుకున్న విషయం తెలిసిందే. స్టార్ హీరోయిన్లకు ఏ మాత్రం తీసిపోదు అన్నట్లుగా ఫేమ్ ను దక్కించుకుంది అమ్మడు. అచ్చ తెలుగు అమ్మాయి అయినప్పటికీ కన్నడ మూవీ ద్వారా సినీ ఇండస్ట్రీకి పరిచయమైంది. శ్రీలీల డెబ్యూ మూవీ కిస్ బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయింది. ఆ తర్వాత రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన పెళ్లి సంద%ఐ% మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా యావరేజ్ టాక్ తెచ్చుకున్నప్పటికీ శ్రీలీల తన అందం, అభినయంతో మంచి పేరు సంపాదించుకుంది. ఆ తర్వాత రవితేజ ధమాకా మూవీలో యాక్ట్ చేసి ఒక్కసారి లైమ్ లైట్ లోకి వచ్చేసింది. సెన్సేషనల్ హీరోయిన్ గా మారి.. టాలీవుడ్ లో ఓ రేంజ్ లో అవకాశాలు అందుకుంది. ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా తొమ్మిది ఆఫర్లు కొట్టేసింది. కానీ ఆమె నటించిన సినిమాల్లో నందమూరి బాలకృష్ణ భగవంత్ కేసరి మూవీ తప్ప మిగతా చిత్రాలు అన్నీ అంతగా మెప్పించలేకపోయాయి. దీంతో కాస్త స్లో అయిన శ్రీలీల.. ఇప్పుడు మళ్లీ ఫామ్ లోకి వచ్చేసి నాన్ స్టాప్ గా షూటింగ్స్ లో పాల్గొంటోంది. బాలీవుడ్, కోలీవుడ్ లో తన సత్తాను ప్రూవ్ చేసుకోవాలని చూస్తోంది. పాన్ ఇండియా లెవెల్ లో పేరు సంపాదించుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. త్వరలోనే బీ టౌన్ లోకి అడుగుపెట్టనుంది. అయితే కొద్ది రోజులుగా నేషనల్ వైడ్ గా మీడియా దృష్టంతా శ్రీలీలపై పడ్డట్టు కనిపిస్తుంది. అందుకు కారణం తెలియకపోయినా.. ఫోకస్ పడిన విషయం మాత్రం నిజమనే చెప్పాలి. బాలీవుడ్ లోకి అమ్మడు ఎంట్రీ ఇవ్వనున్న నేపథ్యంలో ఇలా జరుగుతుందేమోనని కొందరు అంటున్నారు. బీ టౌన్ స్టార్, దేవర విలన్ సైఫ్ అలీ ఖాన్ వారసుడు ఇబ్రహీం అలీ ఖాన్ డెబ్యూ మూవీతో శ్రీలీల.. నార్త్ లోకి ఎంట్రీ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇబ్రహీం హీరోగా చేస్తున్న దిలేర్ మూవీ స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ తో రూపొందుతోంది. ఆ సినిమాలో హీరోయిన్ గా సౌత్ బ్యూటీ శ్రీలీలను ఫిక్స్ చేసినట్లు ఇప్పటికే వార్తలు వస్తున్నాయి. త్వరలోనే అఫీషియల్ అనౌన్స్మెంట్ రానుందని తెలుస్తోంది. అదే సమయంలో మరో బాలీవుడ్ స్టార్ హీరో వరుణ్ ధావన్ సరసన హీరోయిన్ గా శ్రీలీల నటించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. బల్విందర్ సింగ్ జంజువా దర్శకత్వంలో

## పంచె కట్టులో మ్యాడ్ కుర్రాళ్ళు.. గేట్ రెడీ!

తెలుగు సినీ ఇండస్ట్రీలో కంటెంట్ తో మెప్పిస్తే ఎవరైనా హిట్ సాధించవచ్చు అని నేటితరం కొత్త హీరోలు నిరూపిస్తున్నారు. తెలుగు సినీ ఇండస్ట్రీలో కంటెంట్ తో మెప్పిస్తే ఎవరైనా హిట్ సాధించవచ్చు అని నేటితరం కొత్త హీరోలు నిరూపిస్తున్నారు. ఎన్టీఆర్ బావమర్ది నార్నే నితిన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇటీవలే ఆయన తన మొదటి చిత్రం మ్యాడ్ తో మంచి హిట్ కొట్టాడు. కామెడీ ఎంటర్టైనర్ గా వచ్చిన ఈ మూవీలో నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రల్లో నటించి ప్రేక్షకులను మెప్పించారు. మ్యాడ్ చిన్న చిత్రంగా విడుదలై పెద్ద విజయాన్ని సాధించింది. ఊహించని విధంగా బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లు రాబట్టడం విశేషం.ఈ విజయంతో, మేకర్స్ వెంటనే సీక్వెల్ ప్రకటించారు. ఈ సీక్వెల్‌కి మ్యాడ్ స్క్వేర్ అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు, ప్రస్తుతం సినిమా షూటింగ్ జరుపుకుంటోంది. ఎలాంటి గ్యాప్ లేకుండా ప్రమోషన్ డోస్ కూడా పెంచుతున్నారు.

# చుక్కలు చూపిస్తున్న కూరగాయలు......!

## మూలిగే బాధితులపై కూరగాయల దెబ్బ



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 19(వార్తా ప్రభ ప్రతినిధి):–** మూలిగే నక్కపై తాటికాయ పడ్డ సామెత ఇప్పుడు వరద బాధితులకు గుర్తుకు వస్తుంది. గత 15 రోజుల నుండి ఇప్పుడిప్పుడే వరద నుండి తేరుకుంటూ, పనులు లేక ఇల్లు సర్దుకుంటూ నా నా అవస్థలు పడుతుంటే తింటానికి ఎలాగో అలా బియ్యం తెచ్చుకొని కూర వండుకుందామంటే కూరగాయల రేట్లు చుక్కలు చూపిస్తున్నాయి.ఏ కూరగాయ రేటు చూసినా 40రూకు తగ్గకపోవడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. బహిరంగ మార్కెట్లో టమాటా, బీరకాయ, వంకాయ, బెండకాయ వంటి సాధారణ కూరగాయల రేట్లు అదుపులోకి రావడం లేదు. ఆకుకూరలైతే దొరికే పరిస్థితి అసలు కనిపించడం లేదు.....,ఇక వెల్లుల్లి అల్లం సంగతి సరే సరే...330,200. వరదలు ముంచెత్తి పంట పొలాలు మునిగిపోవడంతో ఈ పరిస్థితి వచ్చిందని చెప్తున్నా.... రేట్లు అదుపు చేయడంలో అధికారులు విఫలమయ్యారని ప్రజలు విమర్శిస్తున్నారు.వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం నష్టపరిహారం అంచనాల బిజీగా ఉన్నారు.. కూరగాయల రేట్లు అదుపు చేసే తీరిక అధికారులకు లేదని ప్రజలు బాహాటంగానే చెప్తున్నారు. నిత్య సరుకులు రోజురోజుకీ మండిపోతున్నాయి కనీసం కూరగాయల రేట్లు అన్న అదుపు చేయాలని కోరారు.

# ఢిల్లీలో డయిరీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న చలసాని ఆంజనేయులు

## వరద వల్ల కృష్ణా మిల్క్ యూనియన్ జరిగిన నష్టం పై ఎన్ డి డి బి చైర్మన్ కి వినతిపత్రం అందజేత



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఢిల్లీ ఐ సి ఏ ఆర్ లో జరుగుతున్న డెయిరి కాన్ఫరెన్స్ లో డాక్టర్ మీనేష్ షా, ఛైర్మన్, నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్ ( ఎన్ డి డి బి ) ని గురువారం కలిసి విజయవాడ లో ఇటీవల వచ్చిన తుపాన్ వరదల వల్ల కృష్ణా మిల్క్ యూనియన్, విజయవాడ ఫ్యాక్టరీ పూర్తిగా ముంపునకు గురై అపార నష్టం వాటిల్లిందని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు వివరించారు. గతంలో సమితి సంక్షోభాలలో ఉన్నప్పుడు ఎన్ డి డి బి అనేకసార్లు మద్దతుగా నిలిచిందని, ఈ విపత్కర పరిస్థితులు అధిగమించడానికి మరియు ఫ్యాక్టరీ పునరుద్ధరణకుహూ తక్షణ సహాయం అందించాలని వినతిపత్రంని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ శ్రీ చలసాని ఆంజనేయులు , మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు, అందించారు.ఈ సందర్భంగా ఎన్ డి డి బి చైర్మన్ డాక్టర్ మీనేష్ షా సానుకూలంగా స్పందించి, ఫ్యాక్టరీ పునరుద్ధరణకుహూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారాని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు.ఈ సందర్భంగా జి. కిషోర్, రీజినల్ హెడ్ (దక్షిణ రీజియన్ హెడ్ )నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్ వారికి కూడా వినతిపత్రంని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు , మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు అందించారు.

# కే బి ఎన్ కళాశాల రసాయన శాస్త్ర అధ్యాపకురాలు శైలజకు రసాయనశాస్త్రంలో డాక్టరేట్



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాకరపర్తి భావనారాయణ కళాశాల రసాయన శాస్త్ర అధ్యాపకురాలు ఓ శైజలకు కృష్ణా విశ్వవిద్యాలయం రసాయనశాస్త్రంలో డాక్టరేట్‌ను ప్రకటించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కృష్ణవేణి తెలిపారు. ఆహార నమూనాల పరిశీలనకు సంబంధించి రసాయనశాస్త్రంలో నూతన అంశాలను వివరించటంపై సమర్పించిన పరిశోధన పత్రానికి కృష్ణా విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రకటించినట్లు పేర్కొన్నారు. రసాయనశాస్త్ర సీనియర్ అధ్యాపకురాలు డాక్టర్ ఎం మనోరంజని సారధ్యంలో ఈ పరిశోధనా పత్రాన్ని సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు, హిందూహైస్కూల్స్ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వీ నారాయణరావులు శైలజను అభినందించినట్లు ఆమె పేర్కొన్నారు.

# విద్యార్థులు సాంకేతికత పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి ):–** విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని వక్తలు పేర్కొన్నారు. కేతనకొండ ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో డిపార్ట్ మెంట్ ఆఫ్ ఏఐఎంఎల్ అండ్ డీఎస్ ఆధ్వర్యంలో బుధ, గురువారాల్లో వర్క్ షాపు నిర్వహించారు. టైటిల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ గా పేర్కొన్నారు. ఏఐఎంఎల్ అండ్ డేటా సైన్స్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ షేక్ షాబజ్ ఆధ్వర్యంలో ఈ వర్క్ షాపు నిర్వహించారు. రిసోర్స్ పర్సన్స్ గా ఎ.రవితేజ, కె.కావ్య వ్యవహరించారు. వర్క్ షాపు ముఖ్య వక్తగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణయ్య మాట్లాడుతూ భవిష్యత్ లో టెక్నాలజీని ఎలా వినియోగించుకోవాలి? నిజ జీవితంలో ఎలా అమలు చేయాలో వివరించారు.



ఇలాంటి వర్క్ షాపు లు మరెన్నో ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో నిర్వహిస్తామని, వాటిని ఉపయోగించుకుని విద్యార్థులు మంచి బాటలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.సాయిరాం, డిపార్ట్ మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్ మెంట్ కె.కోటేశ్వరరావు, వివిధ విభాగాల ఫ్యాకల్టీస్ పాల్గొన్నారు.

# సంహిత పుట్టినరోజు సందర్భంగా ప్రేమవిందు



**ఎన్టీఆర్ జిల్లా, రెడ్డిగూడెంసెప్టెంబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి)**రెడ్డిగూడెం మండలం, శ్రీరాంపురం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు వెల్ది రాంబాబు మనవరాలు సుంకర సంహిత పుట్టినరోజు సందర్భంగా రెడ్డిగూడెం ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థల డేకేర్ సెంటర్ నందు నిరుపేదలైన వారికి ఓప్రేమవిందు(అన్నదానం)ఓనిర్వహించారు. వారికి సంస్థ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపురం గ్రామ టిడిపి అధ్యక్షులు బండ్లమూడి జగదీష్, ఉపాధ్యక్షులు జుంజునూరి రాజా, నాదెండ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# “చిర్రగూడూరు బిక్కేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్స్ సీజ్ ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు”



**అడ్డగూడూరు : సెప్టెంబర్ 19 ( వార్త ప్రభ)**అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను మరియు రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు అడ్డగూడూరు ఎస్సై నాగరాజు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం .. అడ్డ గూడూరు మండలం చిర్ర గూడూరు గ్రామానికి చెందిన పర్రెపాటి విష్ణు తండ్రి నరసింహ మరియు ముదురబోయిన అజయ్ తండ్రి నాగమల్లు అను వ్యక్తులు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా వారి యొక్క ట్రాక్టర్లతో చిర్రగూడూర్ బిక్కేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై అక్కడికి వెళ్లి రెండు ట్రాక్టర్లను పట్టుకొని అట్టి వ్యక్తులపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ జరిగిందన్నారు.




# “ఓటర్ జాబితా పై ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన” ఎంపీడీవో డి. శంకరయ్య



**అడ్డగూడూరు: సెప్టెంబర్ 19 (వార్త ప్రభ )**యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శంకరయ్య అధ్యక్షతన జరిగిన 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల లో భాగంగా మండల స్థాయి అన్ని పార్టీల రాజకీయ నాయకులతో ప్రజా ప్రతినిధులతో ముసాయిదా ఓటర్ల జాబితా పై ఉన్న అభ్యంతరాల గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో శంకరయ్య మాట్లాడుతూ అడ్డగూడూరు మండలలో ఉన్న అన్ని గ్రామపంచాయతీ ముసాయిదా ఓటర్ల జాబితా వార్డుల వారిగా ప్రచురించామన్నారు. అభ్యర్థులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 21 లోపు గ్రామపంచాయతీ , ఎంపీడీవో కార్యాలయంలో లిఖితపూర్వకంగా రాసి ఇవ్వాలని తెలిపారు. అభ్యంతరాలను ఈ నెల 26న పరిశీలించి 28న ఓటర్ల జాబితా అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయంలో ప్రచురిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ ప్రేమలత, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## మంత్రులకు తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం వినతి



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 19(వార్తా ప్రభ ప్రతినిధి):–**విద్యుత్ సంస్థలలో పని చేసే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మరియు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ లకు వినతిపత్రం తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమర్పించారు. గురువారం నాడు వారి కార్యాలయాల్లో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగాతెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పర్వతనేని సాంబశివరావు మాట్లాడుతూ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులు సరైన జీతం లేక, పూర్తి వసతులు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కుటుంబ పోషణ కూడా చేయలేని పరిస్థితులలో కార్మికులు జీవనం సాగిస్తున్నారని వారి సమస్యలను విలయనంత త్వరగా పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రులు కార్మికులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు నాడి విద్యుత్ సంఘం కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు స్వతంత్ర కుమార్, ప్రధాన కార్యదర్శి మందడపు దుర్గారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకునూరి రత్న శేఖర్, ప్రచార కార్యదర్శి జొన్నలగడ్డ రాజేష్, షేక్ జానీ షరీఫ్, ఏఎంసి కార్మికుల ప్రతినిధి తమ్మిశెట్టి రామాంజనేయులు సురేంద్ర, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన 121 డివిజన్ అధ్యక్షురాలు సువర్ణ

**కూకట్ పల్లి సెప్టెంబర్19(వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ ప్రగతి నగర్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 121 డివిజన్ ప్రగతి నగర్ అధ్యక్షురాలు సువర్ణ, ప్రధాన కార్యదర్శి అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు సువర్ణ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్ప అని చెప్పారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని కొనియాడారు . ఈ కార్యక్రమంలో బస్తి నాయకులు,పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.



# ఇరవైనాలుగు గంటలు ఇసుక బుకింగ్ కు అవకాశం

● అధికారులను ఆదేశించిన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయిడు ● ఉచిత ఇసుక నూతన పోర్టల్ ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

● వ్యక్తిగత అవసరాల కోసం వాగులు వంగలలో ఇసుక పూర్తి ఉచితం





**అమరావతి,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** ఇరవైనాలుగు గంటలు ఇసుక బుకింగ్ కు అవకాశం కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు అధికారులను అదేశించారు. ఎవరు ఎక్కడినుండైనా ఏ సమయంలోనైనా ఇసుక బుకింగ్ చేసుకోగలిగేలా ఇసుక పోర్టల్ విధానాన్ని నవీకరించాలని స్పష్టం చేసారు. గురువారం సచివాలయంలో ఉచిత ఇసుక పంపణీకి సంబంధించిన ఆంధ్రప్రదేశ్ ఇసుక నిర్వహణ విధానం నూతన పోర్టల్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేస్తూ ఇసుక బుకింగ్ విషయంలో ఎటువంటి సమయ నిబంధనలు అవసరం లేదన్నారు. పోర్టల్ ఆవిష్కరణ నేపధ్యంలో ఇసుక బుకింగ్ కు సంబంధించి తదుపరి రోజుకు అందుబాటులో ఉన్న ఇసుక మాత్రమే బుక్ అవుతుందని అధికారులు వివరించగా, ప్రజల సౌకర్యార్థం దానిని వారం రోజుల నిడివికి పొంచాలని ఆదేశించారు. ఫలితంగా రానున్న వారం రోజులలో అందుబాటులో ఉన్న ఇసుకను ఎవరైనా బుక్ చేసుకునే వెసులు బాటు లభించినట్లయ్యింది. ఎప్పటికప్పుడు ఎదురయ్యే సమస్యలను దృష్టిలో ఉంచుకుని తక్షణ పరిష్కార మార్గాలను అన్వేషించాలన్నారు. ప్రభుత్వం ఉచిత ఇసుక హామీకి కట్టుబడి ఉందని , ఆక్రమంలోనే ప్రతి ఒక్కరూ ఇసుకను పొందగలిగేలా పారదర్శకతకు పెద్దపీట వేయాలని సూచించారు. మరో వైపు చిన్న వాగులు, వంకలలో ఉండే ఇసుక విషయంలో సమీప గ్రామాల ప్రజలకు ఇబ్బంది పట్టరాదన్నారు. వారు తమ వ్యక్తిగత అవసరాల కోసం ఎటువంటి రుసుము చెల్లించకుండా ఇసుక తీసుకువెళ్లగలిగేలా నిబంధలను రూపొందించాలన్నారు. అక్రమ రవాణఆ మైనింగ్ కు అవకాశంలేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, విజిలెన్స్ వ్యవస్థను పటిష్టపరిచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు అధికారులకు స్పష్టమైన అదేశాలు జారీ చేసారు. అబ్కారీ, గనులు, భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఇసుక సరఫరా కు సంబంధించి మూడో పార్టీ తనిఖీకి పెద్ద పీట వేస్తున్నామని, ప్రతి అంశాన్ని మూడో పార్టీ ఎప్పటి కప్పుడు నిశితంగా గమనిస్తూనే ఉంటుందన్నారు. నూతన ఇసుక పోర్టల్ వల్ల వివిధ దశలలో అనుక్షణం నిఘా ఉంటుందని, అధికారుల మొదలు రవాణా దారుల వరకు ఏఒక్కరూ తప్పు చేయలేని విధంగా దీనిని రూపొందించామని తెలిపారు. అయా జిల్లాలకు సంబంధించి కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా స్థాయి కమిటీలు స్ధానిక వ్యవస్థలను నియంత్రిస్తాయని తెలిపారు. పోర్టల్ లో జిల్లాల వారిగా సప్లయ్ పాయింట్ లు, రవాణ చార్జీలు, ఆరోజుకు అందుబాటులో ఉన్న ఇసుక వంటి వివరాలను చూపుతుందన్నారు. లారీల యజమానులు, మధ్యవర్తులు పేరిట వసూలు చేస్తున్న అధిక ధరలను నియంత్రిటానికి పోర్టల్ మార్గం చూపుతుందన్నారు. రవాణా కోసం లారీలను ఎంపానల్ చేస్తున్నామన్నారు. ఉచిత ఇసుక విషయంలో ప్రజలు ఎదుర్కనే ఇబ్బందులను టోల్-ఫ్రీ నంబర్ 1800-599-4599, ఇమెయిల్-ఐడి: dmgapsandcomplaints@yahoo.com., ద్వారా కాని ఫిర్యాదు చేయవచ్చని, ప్రతి ఫిర్యాధు పైనా తప్పని సరిగా చర్య తీసుకుని, సంబంధిత వ్యక్తులకు జిల్లా కలెక్టర్ల కార్యాలయాల నుండి తిరిగి సమాచారం అందిస్తారని సిఎంకు వివరించారు. ఉచిత ఇసుక ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావాలన్నదే ముఖ్యమంత్రి మార్గనిర్దేశకత్వం మేరకు వ్యవహరిస్తున్నమన్నారు. ఈ సందర్భంగా గనులు, భూగర్భ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఇసుక రవాణా లారీలకు జిపిఎస్ అనుసంధానం చేయటం వల్ల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయగలుగుతామన్నారు. ఫీడ్ బ్యాక్ మెకానిజంకు పెద్దపీట వేసామని, ఐవిఆర్ ఎస్ కాల్స్ ద్వారా ఎప్పటి కప్పుడు వినియోగదారుల నుండి స్పందనను తీసుకుంటామన్నారు. రాష్ట్రమంతా ఒకే రీతిన రవాణా చార్జీలు ఉండేలా చర్యలు తీసుకున్నామని, లారీల యజమనూలు నిర్దేశిత మొత్తం కంటే ఎక్కువ వసూలు చేస్తే చర్యలు తీసుకునేలా నిబంధనలను రూపొందించామని వివరించారు. అన్ని రకాల అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ పోలీసు యంత్రాంగం నిఘా ఉంచాలని ఆదేశాలు జారీ చేసామని, పటిష్టంగా చెక్ పోస్టులను నిర్వహిస్తామని తెలిపారు. ఇసుక కొరత లేకుండా స్టాక్‌యార్డ్ లలో లోడింగ్ సామర్థ్యాన్ని పెంచడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టామన్నారు. గనుల శాఖ సంచాలకులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇసుక ఎగుమతి కేంద్రాలలో సిసి టివి నిఘా ఉంచుతున్నామని ముఖ్యమంత్రి దృష్టకి తీసుకువచ్చారు. జిల్లా స్ధాయి కమిటీలను తగిన బాధ్యతలు, అధికారాలు అప్పగించామని పేర్కొన్నారు. పోర్టల్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిఎంఓ అధికారులు, గనుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అంతిమ దశలో ఉన్న.. ఆక్వారంగా అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కృషి: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము







**గుడివాడ,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** పామర్రు మండలం పెదమద్దాలిలో శామ్ ఆక్వా ఎక్స్పోర్ట్స్ కంపెనీ వర్చువల్ గా ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించగ.. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, మంత్రులు కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథి ఎమ్మెల్యేలు వర్ల కుమార్ రాజా బోడే ప్రసాద్.. ఆక్వా రైతులతో కలిసి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా శామ్ ఆక్వా ఎక్స్పోర్ట్స్ కంపెనీ ప్రతినిధులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడారు. ఎన్డిఏ కూటమి ప్రభుత్వం రాకతో రాష్ట్రంలో ఆక్వాకు మంచి రోజులు వచ్చాయనీ హర్షం వెలిబుచ్చారు. అండగా ఉంటానని.. ఆక్వా రైతులకు సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారన్నారు. కమిషన్ల కోసమే గత ప్రభుత్వం ఫిష్ ఆంధ్ర ప్రవేశ పెట్టి.. సామాన్య మత్స్యకారుల పొట్ట కొట్టిందని ఆరోపించారు. గత ఐదేళ్లుగా ఆక్వా రంగాన్ని జగన్ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని విమర్శించారు. ఆఖరికి నాణ్యమైన సీడ్ కూడా రైతులకు అందకుండా చేశారన్నారు. అన్ని ప్రతికూలతలు దాటుకొని పంట పండించిన.. ప్రభుత్వ సిండికేట్లతో ధర లేక రైతులు మోసపోయేవారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీలో ఆక్వారంగాన్ని ప్రోత్సహించేలా ఎన్డీఏ ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటుందన్నారు. ఇకపోతే గుడివాడ నియోజకవర్గంలో ఆక్వారంగా అభివృద్ధికి సీఎం చంద్రబాబును కలుస్తానని.. ముఖ్యంగా గుడివాడ ప్రాంతంలో ఆక్వా హబ్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## దేశ ప్రజలను మభ్య పెట్టేందుకే బిజెపి వందరోజుల పరిపాలన పండుగ..?

● సొంత డబ్బా కొట్టుకునేందుకే బిజెపి అత్యుత్సాహం.. ● బిజెపి వందరోజుల పరిపాలనపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్న సిపిఎం శ్రేణులు..



**గుడివాడ,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** కేంద్రంలోని ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడం బీజేపీ ప్రభుత్వం జరిగింది. మొదటి రెండుసార్లు అధికారంలోకి వచ్చినప్పుడు బిజెపి పూర్తి మెజార్టీతో అధికారానికి వచ్చింది కానీ మూడోసారి ప్రాంతీయ పార్టీల మీద ఆధారపడి అధికారం లోకి వచ్చి.. వందరోజుల పరిపాలన చేశారు. ఈ వంద రోజుల్లో అనేక పథకాలు ప్రకటించారు కానీ ప్రధానమైన ఈ దేశంలో ఈ రోజుకి నిరుద్యోగ సమస్య వెళతాను చేస్తా ఉంది బడ్జెట్లో గాని కేంద్ర ప్రకటించిన వీటిలో గాని నిరుద్యోగ సమస్య పట్టించుకున్న పాపాలు లేదు ధరలు విపరీతంగా పెరిగిపోతాయి దేశంలో ఉపాధి లేక ప్రజలు అల్లాడుతున్నారు అయినా ప్రభుత్వాలు ఏమి పట్టించుకోకుండా వంద రోజులు బ్రహ్మాండమైన పరిపాలన చేశామని ఎలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం డబ్బా కొట్టుకునే పరిస్థితి ఉంది.. నరేంద్ర మోడీ గురించి ఆ రకరకాలుగా ఎలా ప్రచారాలు జరుగుతా ఉన్నాయి సుభద్ర అనే పేరుతో పథకాన్ని రిలీజ్ చేశారు కేంద్ర పథకాలు అసలు ప్రజలకి ఏం ఉపయోగపడుతున్నాయో అర్థం కాని పరిస్థితి ఈ రోజు ఉంది కానీ నరేంద్ర మోడీ ఈ దేశాన్ని బ్రహ్మాండంగా ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేస్తున్నానని గొప్ప చెబుతున్నారు ఎలా ఉందంటే ఉన్నోడికి లేనండి ఇద్దరిని కలిపి యావరేజ్ చేసి లెక్కలు చెప్పే పరిస్థితిలో దేశం ఉంది కాబట్టి ఆలా భారతదేశం అనేక రంగాల్లో ఈరోజు వెనకబడి ఉంది ఈ 100 రోజుల్లో కూడా ఏ రంగంలో అభివృద్ధి లేదు కాబట్టి బిజెపి చెప్పేవన్నీ సొల్లు కబుర్లు అబద్ధాలు అనేది ఈ సందర్భంగా తెలియజేస్తూ వందరోజుల పండగ అంటే ప్రజల్ని మభ్యపెట్టడానికి వీల కేంద్ర ప్రభుత్వం 100 రోజులు అయిపోయింది వందరోజుల్లో మూడోసారి అధికారంలోకి వచ్చి 100 రోజుల్లో ఈ దేశంలో సమస్యలు అన్ని పరిష్కారం ఇచ్చామని మాయమాటలు ప్రజలకు చెబుతున్నారు ఇది కరెక్ట్ కాదని మేము సిపిఎం పార్టీగా ఖండిస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి, ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజిని, సిపిఎం పార్టీ టౌన్ కమిటీ సభ్యులు రేపాని కొండ తదితరులు పాల్గొన్నారు.



గుడివాడ నియోజకవర్గం బొమ్ములూరు గ్రామంలో వినాయక చవితి నవరాత్రుల ముగిసిన సందర్భంగా భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు కృష్ణ డెల్టా ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్, సీనియర్ తెలుగుదేశం నాయకులు గుత్తా శివరామకృష్ణ (చంటి) గారు పాల్గొన్నారు. తొలుత విఘ్నేశ్వరుడికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని గ్రామ పెద్దలతో కలిసి గుత్తా చంటి ప్రారంభించారు. అలాగే గ్రామంలో ఉన్నటువంటి వారు టిడిపి నవీన్ కుమ్మర గుండ రవి నాగరాజు మెరుగుమాల రవి పాల్గొని గ్రామ గ్రామ పెద్దలు అందరు కలిసి కార్యక్రమం జయప్రదం చేసినారు.

-గుడివాడ,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :

# రాష్ట్రంలో 384 కి.మీ. 7 ఎన్.హెచ్.ల అభివృద్ధికి రూ.6585 కోట్లు మంజూరు

● గంతలు లేని రహదారుల రాష్టంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దుతాం ● పిపిపి విదానం అధ్యయనానికై గురజాత్ వెళుతున్న అదికారుల బృందం ● రాష్ట్ర రోడ్లు & భవనాల శాఖ మంత్రి బి.సి.జనార్ధన రెడ్డి

**అమరావతి,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో 384 కి.మి. మేర ఏడు జాతీయ రహదారుల అభివృద్ధికి రూ. 6,585 కోట్ల నిధులను కేంద్రం మంజూరు చేసినట్లు రాష్ట్ర రోడ్లు&భవనాలు,మౌళిక వసతులు, పెట్టుబడుల శాఖ మంత్రి బి.సి.జనార్ధన రెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ద చూపుతూ ప్రధాన మంత్రి కార్యాలయం అధికారులు, కేంద్ర రోడ్డు రవాణా & జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ ఘడ్గరీ తో పలు మార్లు సంప్రదింపులు జడపడం వల్లే ఇంత పెద్ద మొత్తంలో రాష్ట్రానికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఇందుకు దేశ ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర రోడ్డు రవాణా & జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ ఘడ్గరీకి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఆయన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ భారత మాల కార్యక్రమం క్రింద గతంలో రాష్ట్రానికి మంజూరు చేసిన ఈ ఏడు ప్రాజెక్టులు పలు కారణాల వల్ల ఆగిపోవడం జరిగిందన్నారు. అయితే వీటిని మళ్లీ పునరుద్దరించి సంబందిత నిధులు రాష్ట్రానికి మంజూరు చేయించాలనే లక్ష్యంతో బుధవారం తాను స్వయంగా డిల్లీ వెళ్లి కేంద్ర రోడ్డు రవాణా & జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ ఘడ్గరీ కార్యాలయంతో చేసిన సంప్రదింపులు ఫలప్రధం అయ్యాయన్నారు. ఫలితంగా స్టాండింగ్ ఫైనాన్స్ కమిటీ ఆ ఏడు ప్రాజెక్టులను భారత మాల పథకం నుంచి తొలగించి నేషనల్ హైవేస్ అర్డనరీ ప్రొగ్రామ్ నందు చేర్చి నేడు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. ఈ విషయంలో కేంద్రం సానుకూలంగా స్పందించడం వల్ల రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణకు మరో ముందడుగు పడినట్లైందన్నారు. నేషనల్ హైవేస్ అర్డనరీ ప్రొగ్రామ్ (NHO) క్రింద రాష్ట్రానికి మంజూరు చేసిన ఆ ఏడు ప్రాజెక్టుల వివరాలను ఆయన




తెలుపుతూ కొండమూడు నుంచి పేరిచర్ల వరకు 49.9 కి.మీ మేర జాతీయ రహదారి,సంగమేశ్వరం నుంచి నల్లకాలువ మరియు వెలుగోడు నంద్యాల జిల్లా వరకు 62.5 కి.మీ జాతీయ రహదారి,నంద్యాల నుంచి కర్నూలు/ కడప బోర్డర్ సెక్షన్ వరకు 62 కి.మీ జాతీయ రహదారి,వేంపల్లి నుంచి చాగలమర్రి సెక్షన్ వరకు 78.95 కి.మీ జాతీయ రహదారి ,గోరంట్ల నుంచి హిందుపూర్ సెక్షన్ వరకు 33.58 కి.మీ జాతీయ రహదారి,ముద్దనూరు నుంచి బి. కొత్తపల్లి సెక్షన్ వరకు 56.5 కి.మీ జాతీయ రహదారి,పెందుర్తి నుంచి బవ్వరా సెక్షన్ వరకు 40.55 కి.మీ. జాతీయ రహదారి లు ఉన్నాయి. అదే విధంగా ప్రతి ఏడాది సిఆర్ఐఎఫ్ పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రూ. 350 కోట్లు మంజూరు చేయడం జరుగుతుందని, అయితే ఆ నిధులను రూ. 500 కోట్లకు పెంచమని చేసిన తమ విజ్ఞప్తికి కేంద్రం సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్రానికి రూ. 500 కోట్లు మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో రోడ్లు & భవనాల శాఖకు చెందిన 31 రహదారులను జాతీయ రహదారులుగా అప్ గ్రేడ్ చేయమని కోరుతూ కేంద్రానికి చేసిన విజ్ఞప్తికి కేంద్రం సానుకూలంగా స్పందించి, సంబందిత చర్యలను త్వరలోనే చేపట్టడం జరుగుతుంది హామి ఇచ్చినట్లు మంత్రి తెలిపారు.

**గంతలు లేని రహదారుల రాష్టంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దుతాం..** గత ప్రభుత్వం రహదారుల నిర్వహణపై అశ్రద్ద చూపడం వల్ల రాష్ట్రంలో పలు రహదారులు అధ్వానంగా మారాయని, వాటిని ఇప్పుడు పునరుద్దరించాలంటే అదిక మొత్తంలో రెండు రెట్లు మేర ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రహదారులపై గుంతలను కూడా పూడ్చే చర్యలు గత ప్రభుత్వం చేపట్టలేదని, అయితే ఆ గుంతలను పూడ్చేందుకై ప్రస్తుతం తమ ప్రభుత్వం రూ. 290 కోట్ల మేరు నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో వర్షాకాలం తదుపరి నవంబరు నుండి రహదారుల గుంతలు అన్నీ పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టి గుంతలు లేని రహదారుల రాష్టంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దుతామన్నారు. అదే విధంగా ఈ మద్య కాలంలో సంబవించిన వరదల వల్ల చాలా రహదారులు దెబ్బతిన్నాయని, వాటి పునరుద్దరణకు రూ. 186 కోట్ల మంజూరు చేస్తూ త్వరలో ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

**పిపిపి విదానం అధ్యయనానికై గురజాత్ వెళుతున్న అధికారుల బృందం..** గజరాత్, అస్సామ్ తో పాటు పలు రాష్ట్రాల్లో రహదారుల నిర్వహణకు పిపిపి విదానాన్ని విజయవంతంగా అమలు పర్చడం జరుగుచున్నదన్నారు. ఆ విధానాన్ని అధ్యయనం చేసి మన రాష్ట్రంలో కూడా అమలు పర్చాలనే లక్ష్యంతో ఈ నెల 23 మరియుట 24 తేదీల్లో తమతో పాటు అధికారుల బృందం గుజరాత్ వెళుతున్నట్లు మంత్రి తెలిపారు. ఈ అధ్యయన బృందం ఒక నివేదికను రూపొందించి రాష్ట్ర ముఖ్యమంత్రికి త్వరలోనే సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు.

## ఖాతాదారుల సేవలకు ప్రాధాన్యం

● కే సి బి ఎస్ చైర్మన్ కోసూరి





**కాకినాడ,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** కే సి బి ఎస్ పురోభివృద్ధికి కారణమైన ప్రతి ఒక్క ఖాతాదారునికి మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని ది కాకినాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ కోసూరి శ్రీనివాస్ సత్యనారాయణ మూర్తి తెలిపారు. స్థానిక రామయ్య వీధిలోని కెసిబిఎస్ కార్యాలయ ఆవరణలో సంస్థ సభ్యుల ఆరోగ్య పరిరక్షణలో భాగ ంగా ట్రస్టు హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్డియాలజీ, నెఫ్రాలజీ, జనరల్ మెడిసిన్, ఆప్తమాల జీ సమస్యలకు సంబంధించి వైద్యనిపు ణులు హాజరై వైద్య సేవలు అందిం చారు. సభ్యుల వైద్య సమస్యలకు అనుగుణంగా అవసరమైన పరీక్షలు చేసి సూచనలు ఇచ్చారు.ఈ సందర్భ ంగా కే సి బి ఎస్ చైర్మన్ కోసూరి శ్రీనివాస సత్యనారాయణమూర్తి మాట్లాడు తూ ఖాతాదారుల తోడ్పాటుతో శత వసంతాలు పూర్తి చేసుకున్న కేసిబిఎస్ మరిన్ని మెరుగైన సేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. కే సి బి ఎస్ ఉపాధ్యక్షుడు రెడ్డి వీర రాజేంద్రకుమార్ మాట్లాడుతూ సంస్థ పురోభివృద్ధి కోసం ప్రతి ఉద్యోగి మరింత కష్టించి పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ కోసూరి తో పాటు పాలకవర్గ సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.కేసిబిఎస్ మాజీ అధ్యక్షులు కోసూరి కృష్ణారావు,కోసూరి యదుసూర్య చిత్రపటాలకు తొలుత పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కెసిబిఎస్ కార్యదర్శి ముమ్మడి గోవిందు, డైరెక్టర్లు కోసూరి లక్ష్మీప్రసాద లావణ్య, ముమ్మిడి వెంకటరమణ, ముత్తా మధు, మేనేజర్ చీమలకొండ గంగాధరం ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డూ ప్రసాదంపై టీడీపీ, వైసీపీ నీచ రాజకీయాలు: వైఎస్ షర్మిల

**విజయవాడ,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :** తిరుమల శ్రీవెంకటేశ్వరుడి ప్రసాదం లడ్డూపై తీవ్ర రాజకీయ దుమారం నడుస్తోంది. ఈ పవిత్రమైన లడ్డూ ప్రసాదం తయారీకి జంతువుల నూనెలు వాడారని స్వయంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆరోపణలు చేయడం కలకలం రేపింది. పవిత్రమైన తిరుమల ఆలయంపై అలాంటి వ్యాఖ్యలు చేయడం పట్ల ఇప్పుడు నెట్టింట చర్చకు దారితీసింది. కాగా చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఖండించారు. దేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దని ఆమె హితవు పలికారు. ఈ మేరకు తిరుమల లడ్డూపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై వైఎస్ షర్మిల 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. తిరుమలను అపవిత్రం చేస్తూ, హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా టీడీపీ, వైసీపీలు నీచ రాజకీయాలు చేస్తున్నాయని ఆమె మండిపడ్డారు. సీఎం హోదాలో లడ్డూ ప్రసాదంలో నెయ్యికి బదులు జంతువుల నూనెలు వాడారంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు తిరుమల పవిత్రత, ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్నాయని షర్మిల ఆందోళన వ్యక్తం చేశారు. కోట్లాదిమంది హిందువుల ఆరాధ్య దైవం వేంకటేశ్వరుడికే మచ్చ తెచ్చేలా ఉన్నాయని తెలిపారు.



ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండలం జి.కొండూరు గ్రామంలోని మండల పరిషత్ కమ్యూనిటీ హాలులో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక టీడీపీ,నాయకులతో కలిసి ప్రారంభిస్తున్న మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్,

-జి.కొండూరు,సెప్టెంబరు 19 (వార్తాప్రభ) :

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188